జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 15 సంచిక 149 విశాఖపట్నం ఆదివారం 13 ఫిబ్రవరి 2022 8 పేజీలు వెల : 5.00




# అటు జిల్లాల కోసం.. ఇటు జిల్లా పేర్ల కోసం..వార్..!

## ఏపీలో రసవత్తరంగా రాజకీయాలు..!

అమరావతి : కృష్ణా జిల్లాకు సంబంధించి పేర్లపై ప్రధాన రాజకీయ పార్టీల నేతల మధ్య డైలాగ్ వార్ నడుస్తోంది. వంగవీటి రంగా పేరు పెట్టాలంటూ టీడీపీ నేత బోండా ఉమ దీక్ష చేపట్టారు. ఎన్టీఆర్ పేరు వ్యతిరేకిస్తూ.. కులాల మధ్య చిచ్చు పెట్టేలా టీడీపీ వ్యవహరిస్తోందని అధికార వైసీపీ విమర్శలు చేస్తోంది. దీక్ష కు, రాజకీయాలకు సంబందం లేదని, రంగా అభిమానులుగా, ప్రజల అభిప్రాయాన్నే తాము లేవనెత్తామని బోండా ఉమ అంటున్నారు.కొత్త జిల్లాల విభజన ప్రకారం కృష్ణా జిల్లా కాస్తా విజయవాడ, మచిలీపట్నం జిల్లాలు అవుతున్నాయి. అయితే ఈ జిల్లాల పేర్లపై ఇప్పుడు రగడ మొదలైంది. వైసీపీ, టీడీపీ నేతల మధ్య డైలాగ్ వార్ నడుస్తోంది. విజయవాడ కేంద్రంగా ఏర్పడుతున్న కొత్త జిల్లాకు వంగవీటి రంగా పేరు పెట్టాలని టీడీపీ నేత బోండా ఉమ డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు ఆయన దీక్ష చేపట్టారు.ఎన్టీఆర్ పేరు పెడితే స్వాగతించకుండా.. కులాల మధ్య చిచ్చు పెట్టేలా టిడిపి వ్యవహరిస్తోందని మంత్రి కొడాలి నాని మండిపడ్డారు. దీనిపై టీడీపీ నేతలు దీక్షలు చేస్తున్నారని, చంద్రబాబు వెనుక ఉండి డ్రామాలాడిస్తున్నారని ఆరోపించారు. జిల్లాకో విధంగా టీడీపీ నేతలు కొత్త జిల్లాలపై రగడ చేస్తున్నారని మండిపడ్డారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు ఈ పని చేయలేదని ఆయన ప్రశ్నించారు. కమ్మ, కాపు సామాజిక వర్గాల మధ్య చిచ్చు పెట్టేలా టీడీపీ నేతలు వ్యవహరిస్తున్నారని విమర్శలు చేస్తోంది. కొడాలి నాని వ్యాఖ్యలపై టీడీపీ నేత బోండా ఉమ ఘాటుగా స్పందించారు. ఎన్టీఆర్ పేరును వ్యతిరేకిస్తూ ఎవరు? ఎక్కడ చెప్పారు? అని పరుష వ్యాఖ్యలతో విరుచుకుపడ్డారు. ఓట్ల కోసం వంగవీటి రంగా విగ్రహాలు కావాలి, దండలు వేస్తారు, కానీ, ఆయన పేరు మాత్రం వద్దా? అని ప్రశ్నించారు. మెజారిటీ ప్రజల అభిప్రాయాన్నే తాము వ్యక్త పరిచామన్నారు. తాము చేపట్టిన దీక్ష రాజకీయాలకు అతీతంగా చేపట్టామన్నారు. ఈ దీక్షకు అన్ని పార్టీల నేతలు, రంగా అభిమానులు హాజరయ్యారని తెలిపారు బోండా ఉమ. మొత్తానికి జిల్లాల పేర్లపై ఇరు పార్టీల నేతల మధ్య డైలాగ్ వార్ నడుస్తోంది. ఈ పేర్ల పై జరుగుతున్న పొలిటికల్ ఫైట్ లో ఎవరిది పై చేయి..ఎవరికి మైలేజ్ వస్తుంది చూడాలి.

# కొత్త జిల్లాలపై సూచనల పరిశీలనకు కమిటీ

అమరావతి: కొత్త జిల్లాలపై వచ్చే అన్ని రకాల అభ్యంతరాలు, సూచనలను క్షుణ్ణంగా పరిశీలించి, అధ్యయనం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కమిటీ ఏర్పాటుచేసింది. కొత్తగా మరో 13 జిల్లాల ఏర్పాటుకు సంబంధించి ప్రభుత్వం నోటిఫికేషన్లు ఇచ్చిన విషయం తెలిసిందే. వీటిపై అభ్యంతరాలు, సూచనలను జిల్లా కలెక్టర్లకు ఇచ్చేందుకు సర్కారు 30 రోజుల గడువు ఇచ్చింది. ఆయా జిల్లాల్లో కలెక్టర్లు వీటిని స్వీకరిస్తున్నారు. వాటిపై ఆషామాషీగా నిర్ణయం తీసుకోకుండా పూర్తిగా పరిశీలించాలని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇటీవల అధికారులను ఆదేశించారు.జిల్లాల ఏర్పాటు ప్రజల మనోభావాలతో ముడిపడి ఉండడంతో తమ దృష్టికి వచ్చిన ప్రతి అంశాన్ని పరిశీలించి అవసరమైన సమాచారంతో




విస్తృతంగా అధ్యయనం చేశాకే దానిపై నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ఇందుకు ప్రణాళిక శాఖ కార్యదర్శి, సీసీఎల్‌ఏ కార్యదర్శి, అన్ని జిల్లాల కలెక్టర్లతో ఒక కమిటీని ఏర్పాటుచేశారు. ఇక తాము అందుకున్న విజ్ఞప్తులను కలెక్టర్లు www. drp.ap.gov.in వెబ్ సైట్‌లో ప్రతీరోజూ అప్‌లోడ్ చేయాల్సి వుంటుంది. ఇలా అప్‌లోడ్ చేసే ప్రతి అభ్యంతరం, సూచనను పరిశీలించి దానిపై రిమార్కు రాయాలి.ఆ తర్వాత వాటిని కలెక్టర్లు, రాష్ట్రస్థాయి అధికారుల కమిటీ పరిశీలిస్తుంది. వచ్చిన అభ్యంతరాలు, సలహాలను ఈ కమిటీ పూర్తిగా అధ్యయనం చేసి అది సహేతుకమైనదా? పరిగణలోకి తీసుకోవాలా లేదా? అని నిర్ణయిస్తుంది. ప్రతి అభ్యంతరం, పరిశీలనను స్వీకరించాలా? తిరస్కరించాలో? చెబుతూ ఈ కమిటీ సిఫారసు చేస్తుంది.

# ఏపీకి ప్రత్యేక హెూదా ఎండమావేనా..?

## అజెండా నుంచి తొలగించిన కేంద్ర హెూంశాఖ




న్యూఢిల్లీ: ఏపీ, తెలంగాణ మధ్య పరిష్కారం కాని విభజన సమస్యలపై కేంద్రం నిర్వహించనున్న భేటీలో కీలక పరిణామం చోటు చేసుకుంది. సమావేశంలో చర్చించే ప్రధాన అజెండా నుంచి ఏపీ ప్రత్యేక హెూదా అంశాన్ని కేంద్ర హెూంశాఖ తాజాగా తొలగించింది. అజెండాలో మార్పులు చేస్తూ తాజాగా మరో సర్క్యులర్ జారీ చేసింది. రాజకీయంగా చర్చనీయాంశమైన ప్రత్యేక హెూదాను అజెండా నుంచి తొలగిస్తున్నట్లు కేంద్ర హెూంశాఖ తెలిపింది. త్రిసభ్య కమిటీలో చర్చించాల్సిన 9 అంశాల నుంచి అయిదు అంశాలకే పరిమితం చేసింది.తొలుత ప్రత్యేక హెూదా, వెనకబడిన జిల్లాలకు నిధులు సహా తొమ్మిది అంశాలను అజెండాలో పేర్కొన్న కేంద్ర హెూంశాఖ.. ఆ తర్వాత ప్రత్యేక హెూదాను తొలగించింది. ప్రత్యేక హెూదా, పన్ను రాయితీలు, వెనకబడిన జిల్లాలకు నిధులు, వనరుల సర్దుబాటు అంశాలను తొలగిస్తున్నట్లు సర్క్యులర్ జారీ చేసింది. కాగా తెలుగు రాష్ట్రాలకు సంబంధించి పరిష్కారం కాని విభజన సమస్యలపై కేంద్ర హెూంశాఖ ఈనెల 17న కీలక సమావేశం ఏర్పాటు చేయనున్న విషయం తెలిసిందే. కేంద్ర హెూం శాఖ జాయింట్ సెక్రటరీ నేతృత్వంలో ఏపీ, తెలంగాణ ఉ?న్నతాధికారులతో త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేసింది. ఈ త్రిసభ్య కమిటీలో ఏపీ నుంచి ఎస్ఎస్ రావత్, తెలంగాణ నుంచి రామకృష్ణా రావు ఉన్నారు.

# 2 లక్షల కేజీల మత్తుకు నిప్పు పెట్టిన ఏపీ పోలీస్ బాస్



అమరావతి: ఏపీ సర్కార్ గంజాయిపై ఉక్కుపాదం మోపిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే దేశ చరిత్రలోనే మొట్టమొదటి సారిగా భారీ స్థాయిలో గంజాయిని ధ్వంసం చేశారు ఏపీ పోలీసులు. ఆపరేషన్ పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా గంజాయి నిర్మూలనకు శ్రీకారం చుట్టారు. విశాఖ ఏజెన్సీ ప్రాంతంలో డీజీపీ గౌతం సవాంగ్ వివిధ శాఖల సమన్వయంతో, సరిహద్దు రాష్ట్రాల సహకారాలతో ఈ కార్యక్రమం చేపట్టారు. విశాఖ ఏజెన్సీలో భారీ స్థాయిలో గంజాయి తోటలపై ఉక్కుపాదం మోపింది పోలీసు శాఖ. గిరిజన గ్రామాలలో సాగవుతున్న గంజాయిని ధ్వంసం చేశామని తెలిపారు డీజీపీ. విశాఖ మన్యంతోపాటు ఆంధ్రా-ఒడిశా సరిహద్దు గ్రామాల్లో ఎన్నో ఏళ్లుగా గంజాయి సాగు కొనసాగుతోంది. అయితే ఇటీవల కాలంలో మత్తు సాగుకు విశాఖ హబ్‌గా మారిందని విమర్శలు వచ్చాయి. దేశంలోని వివిధ ప్రాంతాలకు వైజాగ్ నుంచే గంజాయి వెళ్తుందనే కామెంట్స్ వినిపించాయి. (మిగతా 2లో..)

# ప్రముఖ పారిశ్రామికవేత్త రాహుల్ బజాజ్ కన్నుమూత



పుణె: ప్రముఖ పారిశ్రామికవేత్త, బజాజ్ గ్రూప్ మాజీ చైర్మన్ రాహుల్ బజాజ్ కన్నుమూశారు. ఆయన వయసు 83 సంవత్సరాలు. గత కొంతకాలంగా ఆయన న్యూమోనియా, హృద్యోగ సమస్యలతో బాధపడుతున్నారు. గత నెలలో ఆయన పూణెలోని రుబీ హాల్ క్లినిక్‌లో చేరినట్టు ఆసుపత్రి మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ పర్వేజ్ గ్రాంట్ తెలిపారు.శనివారం మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో కుటుంబ సభ్యుల సమక్షంలో ఆయన తుదిశ్వాస విడిచారు. ఆదివారం ఆయన అంత్యక్రియలు జరగనున్నాయి. ఆయన మృతి వార్త తీరని విషాదాన్ని మిగిల్చిందని, బజాజ్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుకుంటున్నట్టు బజాజ్ గ్రూప్ ప్రకటించింది. రాహుల్ బజాజ్ 10 జూన్ 1938న జన్మించారు. బజాజ్ గ్రూపునకు నాలుగు దశాబ్దాలకుపైగా చైర్మన్‌గా సేవలు అందించారు.

# దేశంలో విధానాలన్నీ మోదీ ఇద్దరు మిత్రుల కోసమే : ప్రియాంక గాంధీ



న్యూఢిల్లీ : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వంపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా విరుచుకుపడ్డారు. దేశంలో ప్రస్తుతం రూపొందుతున్న విధానాలన్నీ మోదీ ఇద్దరు మిత్రుల ప్రయోజనం కోసమేనని ఆరోపించారు. ఉత్తరాఖండ్ శాసన సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె శనివారం ఖటిమా సిటీలో ఓ బహిరంగ సభలో మాట్లాడారు. ముఖ్యమంత్రి నుంచి ప్రధాన మంత్రి వరకు బీజేపీ నేతలంతా తమ స్వార్ధ ప్రయోజనాల కోసమే పని చేస్తున్నారని, వారికి ప్రజల గురించి పట్టదని ప్రియాంక ఆరోపించారు. ప్రజల గురించి ఎవరూ ఆలోచించడం లేదన్నారు. (మిగతా 2లో..)



# హాయ్,బాయ్ టైపులోనే నేటి ప్రేమలు




రాజమహేంద్రవరం: ప్రజా పాలన ప్రతినిధి : హాయ్,బాయ్ టైపులోనే నేటి ప్రేమలు ఉంటున్నాయని ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు డా.హిప్నో పద్మా కమలాకర్, సంఘ కార్యనిర్వహణాధికారి పేరు బోయిన రవేష్ కుమార్, ఎస్.ప్రవిణ్ కుమార్ పేర్కొన్నారు. ఫిబ్రవరి 14 వాలెంటైన్ డే ని పురస్కరించుకుని శనివారం ఉదయం రాజమండ్రి న్యూరో సర్జరీ సెంటర్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గతంలో ఫిబ్రవరి 14 న వాలెంటైన్ ను ఉరి తీస్తే నేటి యువత వారిని వారే ఉరి తీసుకుంటున్నారన్నారు. యువత ప్రేమ అనే పద్మ వ్యూహం లో చిక్కుకొని విలవిల్లాడుతున్నారన్నారు. పెద్దలు అమ్మాయిలకు 12 సంవత్సరాలు రాగానే ఆంక్షలు, అబ్బాయిల్ని స్వేచ్ఛగా వదలటం తోనే ప్రేమనే ఆకర్షణ వైపు తొంగి చూస్తున్నారన్నారు. యువత ఎప్పుడూ ప్రేమ అనే పదం చుట్టూ పరిభ్రమిస్తూ ఉంటున్నారన్నారు. నేటి కాస్త ప్రేమ, కాస్త సెక్సు కలిపి ఉన్న ప్రేమ వ్యవహారాల పట్ల మక్కువ చూపుతున్నారని తెలిపారు.ప్రేమంటే యుక్తవయసు వచ్చిన వాళ్ళ మధ్యనే ఉంటుందనే అపోహ చాలా మందిలో ఉందన్నారు. ప్రతి ఒక్కరికీ ప్రేమ అవసరమేననీ ప్రేమ పగతో రగిలిపోయేలా కాకుండా ఎదుటి వారు సంతోషంగా ఉండేలా ఉండాలన్నారు. కౌమరం నుంచి యవ్వనం దశలో ప్రేమ ఆకర్షిస్తుందన్నారు. బయటవారికి అది ఉన్మాదం లా కనపడుతుందన్నారు.అదే విధంగా దేశ ప్రేమ, ఆత్మీయులని ప్రేమించడం అన్నింటినీ మించి యువతి యువకుల మధ్య ప్రేమ కూడా సమాజంలో గుర్తింపు పొందుతుందన్నారు. కులమత వ్యత్యాసాలు ధనిక పేద తారతమ్యాలు ఏవి కూడా ప్రేమకు అవరోధం గా వుండవని తెలిపారు. కానీ మారుతున్న కాలంలో స్వచ్ఛమైన అనురాగానికి, అవకాశం లేకుండా యువత ఎన్నో మోసాలకు గురౌతున్నారని చెప్పారు.శారీరకంగా ప్రేమ పేరిట తలెత్తే అవాంచనీయ ఆకర్షణలకు లోనై వంచనకు లోనౌతున్నారని తెలిపారు. ప్రేమ ఒక జాడ్యం గా పరిగణించే పెద్దలు కూడా ఉన్నారన్నారు. యువతి యువకులు ఎవరి భవిష్యత్తును వారు తీర్చుతిద్దుకోని తాత్కాలిక ప్రలోభాలకు, ఆకర్షణలకు లోనుకాకుండా జీవించడమే సమాజ కళ్యాణానికి దారితీస్తుందన్నారు. ప్రేమను తిరస్కరించిన యువత పట్ల యువకుల ప్రవర్తన ఎన్నో విషాదం ఇతివృత్తాలకు దారితీస్తుందన్నారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పెద్దలు మొండి పట్టుదలకు పోకుండా యువత సమస్యలు పరిష్కరించడం మంచిదని తెలిపారు. దేశాభివృద్ధికి, సమాజ సంక్షేమానికి యువ శక్తి ఉపయోగపడేటట్లు మనమంతా కృషి చేయాలన్నారు. పుట్టడం ఒక్కసారే నని. ప్రేమలో మునిగి మరణిస్తారో.తెలుతూ జయిస్తారో తెల్చుకోవాల్సింది యువతేనన్నారు. దేశాభివృద్ధికి, సమాజ సంక్షేమానికి యువత శక్తి ఉపయోగపడేటట్లు మనమంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. యుక్తవయసులోకి వచ్చిన వారికి ఒళ్ళు జలదరింపచేసే పదం ప్రేమేనన్నారు.

## దాతల సేవలు నిరుపమానం



విజయవాడ, ప్రజాపాలన: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రధాన నగరమైన విజయవాడలోని పేదలకు పరోపకారం చేసే అన్నదాతల సేవలు చిరస్మరణీయమని శ్రీగోవిందమాల భక్తసమాజం గోవిందగురు స్వామి ఏనుగుల వెంకట గాంధీబాబు కొనియాడారు. ఈ మేరకు శనివారం రైల్వేస్టేషన్, బి.ఆర్.టి.సి రోడ్డు, వాంబే కాలనీ మాతృదేవో వృద్ధుల ఆశ్రమంలో కమిటీ సభ్యులు పుప్పాల అప్పారావు చేతులమీదుగా అన్నవితరణ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ వెంటేశ్వరస్వామి వారి ఆశీస్సులతో, దాతల సహకారంతో గత సంవత్సరం కాలంగా కొన్ని100ల మందికి పైగా పేదలకు, బాలలకు, వృద్ధులకు అన్నవితరణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.దాత సోమల కార్తీక్ చంద్ర సహకారంతో అన్నవితరణ కార్యక్రమం చేశామని, పేదలకు పరోపకారం చేసే దాతలు నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పారేశే శ్రీనివాస్, దత్తిజ్యోతి, పబ్బతీ కృష్ణ, లంకలపల్లి ప్రసాద్, ఏనుగుల వెంకట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలకు హాజరైన ఎమ్మెల్యే ఏలూరి



చీరాల : పర్చూరు నియోజకవర్గ పరిధిలో జరిగిన పలు శుభకార్యాలకు, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు హాజరయ్యారు. స్వర?కు చెందిన తెలుగునాడు విద్యార్థి సమైక్య పర్చూరు నియోజకవర్గం అధ్యక్షుడు బండారు మహేష్ వివాహవేడుకకు హాజరై, వధూవరులను ఎమ్మెల్యే ఏలూరి ఆశీర్వదించారు. తమ్మవరంలో, దుగ్గిరాల ఆదినారాయణ కుమారుడు వివాహ సందర్భంగా, నూతన వధూవరులచే భక్తి శ్రద్ధలతో జరిపించబడిన సత్యన్నారాయణ స్వామి వ్రతంలో, ఎమ్మెల్యే ఏలూరి పాల్గొన్నారు. ప్రత్యేక పూజలఅనంతరం వధూవరులను ఆశీర్వదించారు.కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## లారీ ట్రాన్స్పోర్ట్ క్వారీ వర్కర్స్ యూనియన్ ఎన్నికలు: అధ్యక్షుడిగా పాపారావు.. ఉపాధ్యక్షుడిగా యేసుబాబు



రాజమహేంద్రవరం : ప్రజాపాలన ప్రతినిధి:ది నేషనల్ మోటార్ లారీ ట్రాన్స్పోర్ట్ క్వారీ వర్కర్స్ యూనియన్ (ఐఎన్ టియుసి అనుబంధం) రాజమండ్రి ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. సుమారు 4 దశాబ్దాలుగా క్వారీ లారీ డ్రైవర్స్ అభ్యున్నతికోసం స్థాపించబడి ప్రతి 3 సంవత్సరాలకు ఒకసారి ఎన్నిక ద్వారా కమిటీ ఎన్నిక చేసుకుని తద్వారా ట్రాన్స్పోర్ట్ కార్మికుల జీతభత్యాలు, ఇతర సదుపాయములు కల్పించుకోవడానికి కృషి చేస్తూ వృత్తిరీత్యా డ్రైవర్లకు, యాజమాన్యానికి మధ్య ఏర్పడే సమస్యలను పరిష్కరించుకుంటు కొనసాగుతోందని ఐఎన్టీయుసి జిల్లా అధ్యక్షుడు ఎన్వి శ్రీనివాసరావు తెలిపారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సామరస్యంగా ఎన్నికలను ఏకగ్రీవంగా నిర్ణయించుకోవడం జరిగింది. ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా పొడి పాపారావు, ఉపాధ్యక్షుడిగా దొంతుమళ్ళ యేసుబాబులను ఎంపిక చేసినందుకు గాను ఐఎన్ టియుసి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి. సంజీవరెడ్డికి, జిల్లా ఐఎన్టీయుసి అధ్యక్షుడు ఎన్వి శ్రీనివాస రావుకి, యూనియన్ పెద్దలు కండేలి భోగియ్య, తాడేపల్లి యేసు, యామన రమేష్, మల్లెమొగ్గల సత్యనారాయణ, దొంతుమళ్ళ కుమార్, దొంతుమళ్ల ఖాదర్, బోరబాటి జోగిబాబు, బండి అప్పారావు, వాతాడ దుర్గారావు, గుండాలి కృష్ణ, తాడేపల్లి శ్రీను, సయ్యద్ హుస్సేన్, పొడి వీర వెంకట రమణ, సహకరించిన డ్రైవర్లందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ ఎన్నికల కార్యక్రమంలో రాష్ట్ర సేవాదళ్ వర్కింగ్ ప్రెసిడెంట్ గోలి రవి, జిల్లా ఐఎన్టియుస్ ప్రధాన కార్యదర్శి లోడ అప్పారావు, నగర ఐఎన్టియుసి అధ్యక్షులు దాసరి ప్రసాద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐఎన్టియుసి అధ్యక్షులు ఎన్వి శ్రీనివాస రావు మాట్లాడుతూ ఎంపికైన నాయకులు ఎల్లప్పుడూ యూనియన్కి అందుబాటులో ఉండాలని డ్రైవర్ల అభివృద్ధికి కృషి చేయాలని, వారి సమస్యను పరిష్కరించుకుంటూ అందరి సహకారంతో ప్రస్తుత సమస్యను దృష్టిలో ఉంచుకొని యాజమాన్యంతో సఖ్యతగా ఉండాలని సూచించారు. దేశంలో, రాష్ట్రంలో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేసి కార్పొరేట్ సంస్థలకు ధారాదత్తం చేస్తున్న బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. దేశం సుభిక్షంగా ఉండాలన్నా, రాష్ట్రాలు అభివృద్ధి చెందాలన్నా ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలియజేశారు.

## ఎపి రైతు సంఘం జిల్లా 22వ మహాసభలను జయప్రదం చేయాలంటూ కరపత్రాలు పంపిణీ



నరసరావుపేట.ప్రజాపాలన : ఆంధ్ర ప్రదేశ్ రైతుసంఘం జిల్లా 22వ మహాసభలను జయప్రదం చేయాలంటూ సిపిఐ ఆధ్వర్యంలో శనివారం మండలంలో కరపత్రాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. మండలంలో రొంపిచర్ల, వీరవట్నం, విప్పర్లపల్లి,గోగులపాడు తదితర గ్రామాల్లో కరపత్రాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యవర్గసభ్యులు వైదన వెంకట్ మాట్లాడుతూ ఈ నెల 13న గుంటూరులో మల్లయ్య లింగం భవన్ లో ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా 22వ మహాసభలు జరుగుతాయని అన్నారు. ఈ మహాసభలలో ఎఐకెయస్ జాతీయ అధ్యక్షులు రావుల వెంకయ్య ,సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్, రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముసునూరు రమేష్ బాబు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేకపోతు శ్రీనివాసరెడ్డి లు పాల్గొని ప్రసంగిస్తారని అన్నారు. ఈ మహాసభలలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను రూపొందించిస్తారని అన్నారు. ఈ మహాసభలలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు ముప్పూరి మధుసూదనరావు, చక్రవరం సుబ్బరాజు, సరికొండ చక్రపాణిరాజు, జమ్ముల వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

## కొత్త జిల్లాలపై సూచనల పరిశీలనకు కమిటీ

(మొదటి పేజీ తరువాయి)

ఈ ప్రక్రియ పకడ్బందీగా, శాస్త్రీయంగా ఉండాలని ప్రభుత్వం స్పష్టంచేసింది. వీరి సిఫార్సుల ఆధారంగా జిల్లాల పునర్వ్యవస్థీకరణపై ఏమైనా మార్పులు, చేర్పులు చేయాల్సి వుంటే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో ఏర్పాటైన ఉన్నత స్థాయి కమిటీ చివరకు నిర్ణయం తీసుకుంటుంది.

## 2 లక్షల కేజీల మత్తుకు నిప్పు పెట్టిన ఏపీ పోలీస్ బాస్

(మొదటి పేజీ తరువాయి)

దీనిపై అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య ఓ రేంజ్‌లో మాటల యుద్ధం నడిచింది. దీంతో గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ గంజాయి సాగుపై ఉక్కుపాదం మోపింది పోలీస్ శాఖ. ఈ క్రమంలో పట్టుబడిన 2లక్షల కిలోల గంజాయిని శనివారం దహనం చేశారు. ఈ గంజాయి విలువ సుమారు రూ. 500 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని ఓ ఈవెంట్‌లా చేసింది పోలీస్ శాఖ. దీని కోసం టెంట్లు, స్పీకర్లు, డ్రోన్ కెమెరాలు వినియోగించారు.

## దేశంలో విధానాలన్నీ మోదీ ఇద్దరు మిత్రుల కోసమే : ప్రియాంక గాంధీ

(మొదటి పేజీ తరువాయి)

దేశంలో కరోనా వైరస్ మహమ్మారి పెరగడానికి కారణం కాంగ్రెసేనని మోదీ ఆరోపించారన్నారు. కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు కేవలం తమ కర్తవ్యాన్ని మాత్రమే నిర్వహించారని చెప్పారు. అష్ట దిగ్బంధనం అమలైన సమయంలో వలస కూలీలు రోడ్లపై నడుచుకుంటూ వెళ్ళారని, వారికి ఎటువంటి సదుపాయాలు లేవని గుర్తు చేశారు. వాళ్ళని అలాగే వదిలేయాలా? మేం రాజకీయాలు చేశామా? అని ప్రశ్నించారు. తాము తమ కర్తవ్యాన్ని నిర్వహించామని తెలిపారు. ఉత్తరాఖండ్‌లో ఉపాధి అవకాశాలు లేనందువల్ల ఎక్కువ మంది ప్రజలు వలస పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రాష్ట్రంలో హిమాలయాలు, ప్రకృతి, పర్యాటక అవకాశాలు ఉన్నాయని, కానీ ఉపాధి మాత్రం లేదని అన్నారు. దేశవ్యాప్తంగా విధానాలన్నీ కేవలం ఇద్దరు పారిశ్రామికవేత్తల కోసం రూపొందుతున్నాయన్నారు. ఆ ఇద్దరూ మోదీకి మిత్రులని చెప్పారు. బడ్జెట్‌లో రైతులు, మధ్య తరగతి వర్గాలు, పేదల కోసం ఏమీ లేదన్నారు. ఉత్తరాఖండ్ శాసన సభ ఎన్నికలు ఫిబ్రవరి 14న జరుగుతాయి. ఓట్ల లెక్కింపు మార్చి 10న జరుగుతుంది.

## రాజమహేంద్రి మహిళా పీ.జీ కళాశాలలో అతి తక్కువ ఫీజుతో ఎం.ఎస్. సి. కంప్యూటర్ సైన్స్ చదువుకొనుటకు సువర్ణ అవకాశం



రాజమహేంద్రవరం : డిగ్రీలో బి.ఎస్.సి. కంప్యూటర్ సైన్స్ కానీ,బి.సి.ఎ.కానీ చదివిన విద్యార్థినిలు రాజమహేంద్రి మహిళా పీ.జీ కళాశాలలో ఏ విధమైన ఎంట్రన్స్ పరీక్ష రాయకుండా ఎం.ఎస్.సి కంప్యూటర్ సైన్స్ కేవలం కళాశాల ఫీజు 15 వేల రూపాయలు అతి తక్కువ ఫీజుతో చదువుకునే అవకాశం కల్పించాము అని ఆదికవి నన్నయ యూనివర్సిటీ అనుబంధ కళాశాల రాజమహేంద్రి మహిళా పి.జీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి సత్య సౌందర్య తెలిపినారు.ఇతర వివరాలకు,ప్రిన్సిపాల్, రాజమహేంద్రి మహిళా పీ.జీ కళాశాల, సౌత్ ఇండియా షాపింగ్ మాల్ వెనుక వీధి, గోకవరం బస్టాండ్ వద్ద, రాజమహేంద్రవరం, సంప్రదించగలరు అని ఒక ప్రకటనలో తెలిపారు.

## తెదేపా ఆధ్వర్యంలో యాత్రికులకు పులిహోర పంపిణీ



నరసాపురం, ఫిబ్రవరి 12 (ప్రజాపాలన ప్రతినిధి) : అంతర్వేది శ్రీలక్ష్మీ నరసింహస్వామి కల్యాణం సందర్భంగా నరసాపురం పట్టణం మీదుగా అంతర్వేది వెళ్లే యాత్రికులకు శనివారం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో పులిహోర, మంచినీరు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పొత్తూరి రామరాజు మాట్లాడుతూ యాత్రికులకు, భక్తులకు ఈ విధమైన సేవా కార్యక్రమం చేయడం ఆనందాన్ని కలిగిస్తుందని అన్నారు. సుమారు ఏడు వేలమందికి పైగా పులిహోర పంపిణీ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పార్టీ తరుపున చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు రాయుడు శ్రీరాములు, జక్కం శ్రీమన్నారాయణ, కొల్లు పెద్దిరాజు, అధికారి అనంత రామారావు, పొన్నాల నాగబాబు, తుమ్మలపల్లి లక్ష్మీనారాయణ, తాడివాడ రమేష్, కొప్పాడ రవీంద్రనాథ్, సంకు భాస్కర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మూడేళ్లుగా మహిళలపై అరాచకాలు... దాడులు



రాజమహేంద్రవరం : ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్ర అధికార పగ్గాలు చేపట్టిన జగన్ మోహన్ రెడ్డి ఏలుబడిలో మూడేళ్లుగా మహిళలపై రాష్ట్రంలో ఏదో ఒక ప్రాంతంలో అత్యాచారం లేక దాడి జరుగుతోందని తెలుగు మహిళలు విరుచుకుపడ్డారు. స్థానిక తిలక్ రోడ్డులోని రాజమహేంద్రవరం సిటీ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మజ్జి పద్మావతి, రాజమండ్రి పార్లమెంట్ మహిళా కమిటీ అధ్యక్షురాలు మాలే విజయలక్ష్మి, తెలుగు మహిళ రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షురాలు ద్వారా పార్వతి సుందరి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తురకల నిర్మల, రాజమండ్రి నగర మహిళా కమిటీ అధ్యక్షురాలు కోసూరి చండీప్రియ తదితరులు మాట్లాడారు. ఇటీవల తెలుగుదేశం పార్టీ నిర్వహించిన నారీ సంకల్ప దీక్షను పోలీసులు ఆంక్షలు పేరుతో అడ్డుకున్నారని విమర్శించారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకూ రాష్ట్రంలో 1500 మంది మహిళలపై దాడులు, అత్యాచారాలు జరిగాయని ఆరోపించారు. వైకాపా పాలనలో రివర్స్ పరిపాలన కొనసాగుతోందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తుందని వారు విమర్శించారు. ఒ.టి ఎస్ పేరుతో సామాన్య ప్రజలను ప్రభుత్వం ఇబ్బంది పెడుతోందని మండిపడ్డారు. ఈనెల 13వ తేదీన రాజమండ్రి మోరంపూడి జంక్షన్ సమీపంలోని గాదాలమ్మ నగర్లోని బీవీఆర్ గార్డెన్స్ లో తెలుగు మహిళా కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత ఆధ్వర్యంలో, రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవాని శ్రీనివాస్ వారి సారధ్యంలో నారీ సంకల్ప దీక్ష ఏర్పాటు చేసినట్టు తెలిపారు. శాసనసభ నియోజకవర్గాల తెలుగు మహిళా అధ్యక్షురాళ్లు, కార్యకర్తలు హాజరవుతారని, మహిళలు అధిక సంఖ్యలో దీక్షకు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జగన్ పాలనలో అభివృద్ధి శూన్యమని, అధికారంలోకి వచ్చిన తరువాత మహిళలను అందలమెక్కిస్తామన్న జగన్ తుగ్లక్ నిర్ణయాలతో పాతాళానికి తొక్కేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలోనే తొలి సారిగా రాజమండ్రిలో ఏర్పాటు చేసిన దిశ పోలీసు స్టేషన్ వల్ల మహిళలకు న్యాయం జరగడం లేదన్నారు. ఇంటి పన్ను, చెత్త పన్ను ఇలా నానా రకాల పన్నులు వేయడంతో పాటు పరోక్షణంగా విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై అధిక భారాలు మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఇబ్బందులు పట్టించుకోకుండా నిద్రపోతున్న అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులను ఈ నెల 13న తాము చేపట్టే నారీ సంకల్ప దీక్షతో నిద్రలేపుతామన్నారు. మహిళలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో రాజమండ్రి పార్లమెంట్ మహిళా కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి మీసాల నాగమణి, కార్యదర్శులు తల్లి పద్మావతి, రమణ కుమారి, రాజమండ్రి నగర కమిటీ ఉపాధ్యక్షురాలు తాడి మరియ, ప్రధాన కార్యదర్శి కానేటి కృపామణి, కార్యదర్శులు మోతా నాగలక్ష్మి, కె శ్యామల, దొంగ నాగమణి, పి దివ్య ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## అష్టలక్ష్మి పాండరీక మహా యాగం ప్రచార రథాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జగన్ మోహన్



నందిగావు ఫిబ్రవరి 12 ప్రజాపాలన ప్రతినిధి: మండలంలోని పల్లగిరి గ్రామ శివారు మాగల్లు రోడ్ లో అత్యంత వైభవంగా నిర్వహించనున్న శ్రీ అష్టలక్ష్మి పాం డరీక మహా యాగం ప్రచార రథాన్ని శాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు శనివారం ప్రారంభించారు.ముందుగా యాగశాల ప్రాంగణంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు ని ర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో విశిష్టత తో నిర్వహిస్తున్న శ్రీ అష్టలక్ష్మి పాండరీ క మహాయాగం ఎటువంటి ఆటంకాలు లేకుండా విజయవంతం కావాలని ఆకాంక్షించారు , అత్యంత వై భవంగా నిర్వహిస్తున్న ఈ మహా యాగాన్ని దైవబ లమే ముందుకు నడిపిస్తుందని తెలిపారు.ఈ కార్య క్రమంలో భక్తులు ,వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకు లు పాల్గొన్నారు.

## పూలే,అంబేద్కర్ రాజ్యాధికార సమితి వార్తలు

### జై భీమ్

ఏపీ పూలే అంబేద్కర్ రాజ్యాధికారసమితి ఆధ్వర్యంలో ఇప్పటివరకు 23 అసెంబ్లీ నియోజకవర్గాలకు ప్రెసిడెంట్ ను నియమించడం జరిగింది.

**శివ భాగ్య రావు బహుజన నేషనల్ కన్వీనర్**
**పూలే అంబెడ్కర్ రాజ్యాధికార సమితి**
**జై పూలే జై బహుజన జై భారత్**

# మతోన్మాద శక్తుల కుట్రలను తిప్పికొట్టాలి



రాజమహేంద్రవరం : ప్రజాపాలన ప్రతినిధి:భారత రాజ్యాంగం రచించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కల్పించిన మతస్వేచ్ఛను హరించేలా వ్యవహరిస్తున్న మనోన్మాద శక్తుల కుట్రలను అందరూ తిప్పికొట్టాలని దళిత, గిరిజన ఐక్యవేదిక ప్రతినిధులు కోరారు. కర్ణాటకలో హిజాబ్ ధరించి వచ్చిన ముస్లిం యువతులను అడ్డుకుని ఆందోళన చేయడం ద్వారా ముస్లిం హిందువుల మధ్య మత విద్వేషాల్ని రెచ్చగొట్టేలా ప్రవర్తించారని మండిపడ్డారు. దళిత, గిరిజన, మైనార్టీ, ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో హిజాబు మద్దతుగా రాజమహేంద్రవరం గోకవరం బస్టాండ్ వద్ద ఆందోళన నిర్వహించి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందచేసారు. ప్రముఖ న్యాయవాది, లాస్ (ఎల్ఎడబ్ల్యుఎస్) ఎన్ఐఓ నిర్వాహకుడు మర్రి బాజ్జీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో దళిత ఐక్యవేదిక ప్రతినిధులు అజ్జరపు వాసు, వైరాల అప్పారావు, కాశి నవీన్ కుమార్, రెల్లి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీలాపు వెంకటేశ్వరరావు, సిఐటియు జిల్లా కార్యదర్శి టి.అరుణ్, డాక్టర్ పోలంకి శోభారాణి, షకీలాభేగం, షేక్ నిజాముద్దీన్, అయేషా అక్బర్, మై మూన్, సుమయ్య, ఉద్యోగ సంఘాల నాయకులు కోరుకొండ చిరంజీవి తదితరులు మాట్లాడారు. కర్నాటక రాష్ట్రంలో ముస్లిం విద్యార్థినులను హిజాబు వ్యతిరేకంగా విద్యార్థులు వేధించడం, బాధించడం చాలా దారుణమని జరిగిన ఘటనను తీవ్రంగా ఖండించారు. ఇటువంటి చర్యలు రాష్ట్రంలో జరగకుండా కఠిన చర్యలు తీసుకుని భారత రాజ్యాంగం ద్వారా కల్పించిన ప్రాథమిక హక్కులైన మత స్వేచ్ఛ, జీవించే హక్కులను కాపాడాల్సిందిగా కోరారు. హిజాబ్ అనేది భారత రాజ్యాంగం ద్వారా ముస్లిం మహిళలకు కల్పించిన హక్కని దాన్ని కాలరాయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. అన్ని మతాల ప్రజలు దేశంలో తమ మత ప్రచారం చేసుకుంటూ స్వేచ్ఛగా జీవించే హక్కును అడ్డుకునే వారికి సరైన రీతిలో బుద్ధి చెప్పాలన్నారు. అక్కడ భారత జాతీయ పతాకాన్ని చింపేసి హిందు పతాకాన్ని ఆవిష్కరించడాన్ని తీవ్రంగా పరిగణించి బాధ్యులపై దేశ ద్రోహం కేసు నమోదు చేసి భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేసారు. ఇటువంటి ఘటనలను ప్రజాస్వామ్య వాదులపై జరుగుతున్న దాడులుగా అందరూ ఖండించాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో ముస్లిం మహిళల మనోభావాలు దెబ్బతినేలా హిజాబ్పై ఆరోపణలు చేయడం అభ్యంతరకరమన్నారు. ఎక్కడ మహిళలు పూజింపబడతారో అక్కడ దేవతలు సంచరిస్తారని, మహిళలను గౌరవించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్న విషయాన్ని గ్రహించి హిజాబ్ ఉద్యమానికి అందరూ మద్దతుగా నిలవాలని కోరారు. భారతదేశంలో భిన్నత్వంలో ఏకత్వం ఉందని దాన్ని అందరూ కాపాడాలన్నారు. రాజ్యాంగాన్ని ఆర్ఎస్ఎస్, బీజేపీ దుష్టశక్తులుగా మారి అమలు కాకుండా చేస్తున్నాయని ఆరోపించారు. మతోన్మాదాన్ని రెచ్చగొట్టి దేశంలో అల్లర్లు చెలరేగేలా చేయాలని చేస్తున్న కుట్రల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేసారు. రాజమహేంద్రవరం వేదికగా చేపట్టిన ఈ కార్యక్రమం స్ఫూర్తితో దేశ సమైక్యతను చాటేందుకు భారతీయులందరూ ఒక్కటేనన్న నినాదాన్ని ఇవ్వాలని కోరారు. దళిత, మైనార్టీ వర్గాలు మేలుకుని ముందడుగు వేయకపోతే తీవ్రంగా నష్టపోయే పరిస్థితులు ఎదురవుతాయని ఆందోళన వ్యక్తం చేసారు. ఇంకా పలువురు ముస్లిం మహిళలు మాట్లాడుతూ హిజాబ్ సంప్రదాయాన్ని చాలా ఏళ్ల నుంచి కొనసాగిస్తున్నామని దానిపై ఇప్పుడు అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగడం కుట్రపూరితమేనని వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వం తక్షణం స్పందించి కర్ణాటకలో మత విద్వేషాలను రెచ్చగొడుతున్న మతోన్మాద శక్తులను కఠినంగా శిక్షించేలా చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఎస్కె నిజామ్, నిరీక్షణ జేమ్స్, ఎండి షరీఫ్, అక్బర్,కె. బాల్జి, డి. మురళీ గాంధీ, మోతా నాగలక్ష్మి, బంగారు నాగేశ్వరరావు, రేగుళ్ల బాలశ్రీధర్, తాడేపల్లి గణేశ్వరరావు, నక్కా సోమేశ్వరరావు, బొర్రా చిన్ని, యిజ్జన మధు, మాజీ కో ఆప్షన్ సభ్యుడు చాన్ భాషా, సిపిఐ నాయకుడు తోకల ప్రసాద్, జిడ్ల అబ్బులు, సిపిఎం నాయకుడు పవన్, రాజా, ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

## టిడిపి సీనియర్ నాయకుడు చింతాకులు గుండెపోటుతో మృతి



ఆలమూరు (ప్రజాపాలన ప్రతినిధి): కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలం మడికి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు చింతాకుల శ్రీనివాస్ (40) శనివారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తూ విజయానికి కృషిచేశారు. చింతాకుల మృతి పట్ల తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు , శాసన మండలి మాజీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం , ఆలమూరు మండల టీడీపీ అధ్యక్షుడు మెర్ల గోపాలస్వామి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

## శ్రీ దత్త సాయి సన్నిధి లో భీష్మ ఏకాదశి పూజ కార్యక్రమం



చిలకలూరిపేట(ప్రజా పాలన) పట్టణ ములోని సుబ్బయ్యతోట లో శ్రీ దత్త సాయి అన్నదానం సమాజము,జయ జయ సాయి ట్రస్ట్ ఆధ్వర్యములో వేంచేసి యున్న శ్రీ దత్త సాయి సన్నిధి లో శనివారం భీష్మ ఏకాదశి సందర్భముగా ప్రత్యేక పూజలు జరిగినాయి,అనంతరం మంచి మనిషి,న్యాయవాది కీర్తి శేషులు తియ్యగూర శివారెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల ఆర్థిక సహకారంతో 100 మంది పేదలకు యాచకులకు,అనాధాలకు అన్నం ప్యాకెట్ల పంపిణీచేశారు.,ట్రస్ట్ చైర్మన్ పూసపాటి బాలాజి మాట్లాడుతూ ముఖ్యమైన రోజులలో దాతలు అన్నదానం జరిపించి,పేద ప్రజల ఆకలి తీర్చడం వలన భగవంతుని దయ వారి మీద ఏర్పడుతుందని,ఆకలిగా ఉన్న వారికి ఆకలితీర్చడం అంటే యజ్ఞం నిర్వహించిన ఫలితం దక్కుతుందని మహర్షులు తెలియ చేసారని,దత్తసాయి పీఠం తరుపున గురువారాలు, అమావాస్య రోజున, దాతలు కోరిన రోజుల్లో అన్నదానం నిరవహిస్తున్నామని తెలిపారు.దాతలు సహకరించి పరబ్రహ్మ అనుగ్రహం పొందవాల్సిందిగా కోరుతున్నామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సరిగమప కుమార్,అల్లాడి ఆధిబాబు తదితరులు పాల్గొన్నారు.

## దేవరంపాడు దేవస్థానం రోడ్డు పనులు ప్రారంభించిన వైసీపీ మండల నాయకులు..



రాజు పాలెం ప్రజాపాలన : తిరుపతి దేవస్థానం గా పేరుపొందిన శ్రీ శ్రీ వెంకటేశ్వర దేవస్థానమునకు కు గుడి మెట్ల స్ట్రైట్ గా రోడ్డు పనులను శనివారం వైసిపి మండల నాయకులు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు సత్తెనపల్లి శాసనసభ్యులు అంబటి రాంబాబు ఆధ్వర్యంలో దేవస్థానం అభివృద్ధి పనులు చురుకుగా 20రోజు నుండి పనులు జరుగుతున్నాయి నేపథ్యంలో గుడికి మెట్లు కి స్ట్రైట్ గా రోడ్డు పని కూడా ప్రారంభించారు మార్చి 5వ తారీఖు లోపులో అన్ని పనులు పూర్తిచేయాలని అంబటి రాంబాబు ప్రత్యేక దృష్టి సారించి మండలనాయకుల ద్వారా పనులు చేస్తున్నారు ఆయన పర్యవేక్షణలో ఎక్కడ అ లోటుపాట్లు లేకుండా క్వాలిటీ మెటీరియల్తో పనుల్ని సాగిస్తున్నారు దీనిలోభాగంగా శనివారం రోడ్డు పని ప్రారంభించారు ఈ సందర్భంగా వైఎస్ఆర్ పార్టీ మండల కన్వీనర్ ఏపూరి శ్రీనివాస రావు గణపవరం మాజీ సర్పంచి మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ మర్రి సుబ్బారెడ్డి దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో దేవరంపాడు దేవస్థానం ఇఓ శ్రీనివాస్ రెడ్డిదేవరంపాడు దేవస్థానం కమిటీ చైర్మన్ అంబటి బ్రహ్మయ్య వైస్ చైర్మన్ కేసర్ శ్రీనివాస్ రెడ్డి డైరెక్టర్ కట్టమూరు శంకర్రావు దేవరంపాడు సర్పంచి పత్తిపాటి దీనమ్మ కోటేశ్వరరావు రాజుపాలెం సర్పంచి పులి బండ్ల అశోక్ ఈశ్వర్ రెడ్డి సిరా రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## అంతర్వేది యాత్రికులకు పులిహోర పంపిణీ



నర్సాపురం, ఫిబ్రవరి 12 (ప్రజాపాలన ప్రతినిధి) : అంతర్వేది శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణ మహోత్సవాల సందర్భంగా అంతర్వేది వెళ్లే యాత్రీకులకు శనివారం జనసేనపార్టీ అధ్యర్యంలో పులిహోర, పెరుగు, మంచినీళ్లు పంపిణీ చేసే కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్ పాల్గొన్నారు. యాత్రికులు ఆకలితో ఇబ్బంది పడకూడదని, సేవే లక్ష్యంగా జనసేనపార్టీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం యాత్రికులకు ఈవిధమైన కార్యక్రమాలు చేపడుతున్నామని బొమ్మిడి నాయకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కౌన్సిలర్లు తోట అరుణ, బొమ్మిడి సూర్యకుమారి, పార్టీ నేతలు కోటిపల్లి వెంకటేశ్వరరావు, చాగంటి మురళి, ఇంజేటి దానం, కలవకొలను తాతాజీ, వలవల నాని, డాక్టర్ మాదంశెట్టి కోటేశ్వరరావు, పొలిశెట్టి సాంబ, వడ్డి ఆకాష్ , కూనపరెడ్డి రామకృష్ణ, జక్కం చిన్న, గ్రంధి నాని, సత్యనారాయణ, వీర మహిళలు పొలిశెట్టి నళిని, అంబటి అరుణ, పిప్పళ్ళ సుప్రజ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వేగేటు వద్ద అండర్ టన్నెల్ బ్రిడ్జి నిర్మించాలి



నరసాపురం, ఫిబ్రవరి 12 (ప్రజాపాలన ప్రతినిధి) : పట్టణంలోని 31వ వార్డు చినమామిడిపల్లి రైల్వే గేటును శాశ్వతంగా మూసివేయటంతో సమీప ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిపై మాజీ శాసనసభ్యులు బండారు మాధవనాయుడు మాట్లాడుతూ గేటుకు అవతల వైపున ఉన్న ప్రజలు, స్కూళ్లకు వెళ్ళే విద్యార్థులు, రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. మూసివేసిన రైల్వేగేటు వద్ద ప్రత్యామ్మాయంగా రహదారి నిర్మించినప్పటికీ గేటుకు అవతలి వైపు ఉన్న ప్రజలు చుట్టూ తిరిగి రావడంతో దూరాభారం పెరిగిందని దీనికి ప్రత్యామ్నాయంగా రైల్వేగేటు వద్ద అండర్ టన్నల్ బ్రిడ్జిని నిర్మించి ప్రజలు, రైతులు, విద్యార్థుల ఇబ్బందులు తొలగించాలని కోరుతూ శనివారం మాధవనాయుడు ఆధ్వర్యంలో స్థానిక రైల్వే స్టేషన్ మాష్టర్ మధుకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో 31వ వార్డు కౌన్సిలర్ పాలూరి బాబ్జి, హైకోర్టు అడ్వకేట్ కలిగినిడి చిదంబరం, కొడవాటి సురేష్, రెడ్డిం శ్రీను, పాలూరి ప్రసాద్, నిప్పులేటి శ్రీను, గునిశెట్టి సత్యనారాయణ, కలిగినిడి కుమార్, శింగంసెట్టి తాతాజీ, చాగంటి ఆనంద్, చాగంటి నరేంద్ర, పులపర్తి దత్తు, జొన్నల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన నగర కార్యదర్శిగా ముమ్మిడి భాగ్యలక్ష్మి



రాజమహేంద్రవరం : ప్రజా పాలన ప్రతినిధి:జనసేన పార్టీ తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్ ప్రకటించిన నగర కమిటీలో కార్యదర్శిగా ముమ్మిడి భాగ్యలక్ష్మి నియమితులయ్యారు. పార్టీకి ఆది నుంచి కష్టపడుతూ, నిస్వార్థ సేవలందించిన ముమ్మిడి భాగ్యలక్ష్మికి పదవి దక్కటంతో నగరంలో మహిళా నేతలు, జనసైనికులు, పార్టీ వీరమహిళలు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ముమ్మిడి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ నగర కమిటీలో సుమారు ఐదుగురు మహిళలకు తగిన ప్రాధాన్యం కల్పించటం ఆనందంగా ఉందని, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మహిళలు రాజకీయాల్లో మరింత రాణించాలని కోరుకునేవారని, వారి కోసమే వీర నారి ఝాన్సీ లక్ష్మీభాయ్ స్ఫూర్తితో వీర మహిళా విభాగం ఏర్పరిచి మహిళలకు అండగా ఉన్నారని గుర్తుచేసారు. జనసేన పార్టీలో సేవలను గుర్తించి నగర కమిటీలో కార్యదర్శిగా నియమించినందుకు తూర్పుగోదావరి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు కందుల దుర్గేష్, మొదటి నుంచి నన్ను ప్రోత్సహిస్తున్న నగర అధ్యక్షులు వై.శ్రీనివాస్, రాజమండ్రి నగర ఇంచార్జ్ అనుశ్రీ సత్యనారాయణలకు కృతజ్ఞతలు తెలియజేసారు. మరింత ఉత్సాహంతో అందరినీ కలుపుకుంటూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, రానున్న నగర కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేస్తామని ముమ్మిడి భాగ్యలక్ష్మి తెలియజేసారు.

## రాజుకున్న విగ్రహాల రగడ



నందిగామ ఫిబ్రవరి 12ప్రజాపాలన ప్రతినిధి: పట్టణం లోని గాంధీ సెంటర్ నందు దేశ నాయకులు విగ్రహాలను తీసివేసి వెనుకకు జరపడాన్ని తెలుగుదేశం పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తూ వస్తుంది ఆ క్రమంలో భాగంగా శనివారం గాంధీ సెంటర్ కూడలిలో నిరసన వ్యక్తం చేశారు అనంతరం తాసిల్దార్ కార్యాలయం చేరుకొని అక్కడ డిప్యూటీ తాసిల్దార్ వినతి పత్రం సమర్పించా రు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వివరణ కోరుతూ గవర్నమెంట్ హాస్పిటల్ భాగంలో ఉన్న చెట్లను తొలగించుటకు ఫారెస్ట్ అధికారులుగాని రెవెన్యూ సిబ్బందినినుండి ఏమైనా అనుమతులు తీసుకున్నారాని వివరణ కోరగా వారు ఇవ్వలేదనిసమా ధానమిచ్చా రని ఆమె తెలిపారుఅనంతరం ఆమె మీ డియాతో మాట్లాడుతూవిగ్రహాల కోసం కొత్తగా స్థలం చూపిస్తున్నారు గవర్నమెంట్ హాస్పిటల్ లో గోడను కూడా కూల్చివేశారన్నారు.అక్కడ దాదాపుగా 30 ఏ ళ్ళ నాటి చెట్లు ఉన్నాయి నాలుగు, ఐదు చెట్లను అ నుమతులు లేకుండా కొట్టేసారన్నారు.జిల్లా కలెక్టర్ అధికారులు ఇంత జరుగుతున్న ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో వారిపై శాఖపరమైన తగిన చర్య లు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో తెదేపా శ్రేణులు నాయకులు కార్యకర్తలు ప్రజ లు విరివిగా పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే మొండితోక జగన్మోహ నరావు



నందిగామం రూరల్ ఫిబ్రవరి 12 ప్రజా పాలన ప్రతినిధి పట్టణ శివారు అడవిరావులపాడు గ్రామంలో గాడిపర్తి శ్రీనివాసరావు కుమారుడు సుధీర్- ప్రత్యూష ల వివాహ రిసెప్షన్ వేడుకలో ఎమ్మెల్యే మొండితోక జ గన్మోహనరావు పాల్గొని నూతన వధూవ రులను ఆశీర్వదించారుఈ కార్యక్రమంలో స్థానిక వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు .


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం
కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
| --- | --- | --- |
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

ప్రజాపాలన
సంపాదకీయం
ఆదివారం 13, ఫిబ్రవరి 2022

# భద్రాద్రిని ఆంధ్రలో కలపాలి

పదకొండు జిల్లాల ఆంధ్ర రాష్ట్రం 1956లో తొమ్మిది జిల్లాల తెలంగాణను కలుపుకొని 20 జిల్లాల ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌గా అవతరించింది. భూమి గుండ్రంగా ఉందన్నట్లు 2014లో రాష్ట్ర విభజన అనంతరం మళ్లీ 13 జిల్లాల అవశేష ఆంధ్రప్రదేశ్‌గా మిగిలిపోయింది. బ్రిటిష్ పాలనా కాలంలో ఏర్పడినవి 11 జిల్లాలు కాగా, స్వాతంత్ర్యానంతరం ఈ 75 సంవత్సరాలలో రెండు కొత్త జిల్లాలు ఆంధ్రాలో ఏర్పడ్డాయి. 2021లో జరగవలసిన జనగణన కరోనా కారణంగా వాయిదాపడినందున కేంద్ర రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా ఉత్తర్వుల మేరకు రాష్ట్రాలు తమ జిల్లాల సరిహద్దులు మార్చుకునేందుకు, కొత్త జిల్లాల ఏర్పాటుకు 2022 జూన్ వరకు వెసులుబాటు లభించింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 73వ గణతంత్ర దినోత్సవం అర్ధరాత్రి మరో 13 కొత్త జిల్లాల ఏర్పాటు కోసం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ సందర్భంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ సేవలు సమర్థంగా అమలు, ఆయా ప్రాంతాల అభివృద్ధి అనే లక్ష్యంతో కొత్త జిల్లాలు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. తెలుగువారి పర్వదినం ఉగాది నుంచి కొత్త జిల్లాలు అమలులోకి వస్తాయని ప్రకటించి ప్రజలు అభ్యంతరాలు తెలుపుకోవడానికి ఒక నెల గడువు ఇచ్చారు. ఈ ఎలక్ట్రానిక్ ఏజ్‌లో ఈ గవర్నెన్సు, ఆన్‌లైన్ కరస్పాండెన్స్ వర్క్ ఫ్రం హెూం అమలవుతున్న సాంకేతిక యుగంలో ఒకేసారి ఏకంగా 13 జిల్లాలను 26 జిల్లాలుగా పెంచడం, విభజించడంలోని ఔచిత్యం ఏమిటో ప్రశ్నార్థకంగా మిగిలింది. విభజనానంతరం ఏపీ నాలుగు లక్షల కోట్ల రూపాయల రుణ ఊబిలో కూరుకుపోయింది. దైనందిన పరిపాలనా ఖర్చులకే అప్పులు చేయవలసి వస్తోంది. 13 కొత్త జిల్లా కేంద్రాలలో రాష్ట్ర ప్రభుత్వం జిల్లా స్థాయి ప్రభుత్వ ఆసుపత్రులు, విద్యాసంస్థలు ఏర్పాటు చేస్తేనే కొత్త జిల్లాల వల్ల గ్రామీణులకు ప్రయోజనం దక్కుతుంది. కొత్త జిల్లాల వల్ల అదనంగా వచ్చే ఉద్యోగాలు ఎన్నో, భవనాల నిర్మాణానికి నిధుల అంచనా, కేటాయింపులపై ఆర్థిక ప్రణాళిక ముందుగా ప్రకటిస్తే ప్రజలకు నమ్మకం కలుగుతుంది. నాయకుల పేర్లు ప్రాజెక్టులకు, సంస్థలకు, రహదార్లకు పెట్టుకుని గౌరవించుకోవచ్చు. సరే, జిల్లాల కందిరీగల తుట్టెను ఎలాగూ కదిలించారు కాబట్టి రాష్ట్ర విభజనలో తెలంగాణకు అన్యాక్రాంతమైన ఆంధ్రాలో గతంలో తూర్పుగోదావరి జిల్లాలో భాగంగా ఉన్న భద్రాచలంను తిరిగి ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేసే సమయం ఇదే. 2019 జూన్‌లో ఏపీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ఇరు రాష్ట్రాల మధ్య పెండింగ్‌లో ఉన్న సమస్యలపై సుహృద్భావ వాతావరణంలో చర్చలు జరిపారు. అదే సందర్భంలో జగన్ ఆంధ్రాకు చెందిన భద్రాచలాన్ని ఏపీకి అప్పగించాలని కెసిఆర్‌తో చర్చించారు. అందుకు కెసిఆర్ సానుకూలంగా స్పందించారు కూడా. తెలంగాణ ఉద్యమ సమయంలో సైతం కెసిఆర్ 1956లో ఆంధ్రప్రదేశ్‌లో విలీనం అయిన తెలంగాణ ప్రాంతం మినహా అదనంగా ఒక్క అంగుళం భూమి కూడా తెలంగాణకు కోరబోమని విస్పష్టంగా చాలాసార్లు వెల్లడించారు. అధికార వర్గాలలో సైతం కొంతమేరకు చర్చలు జరిగినా ఆ తరువాత సిఎం జగన్ భద్రాచలంపై ఎందుకో సైలెంట్ అయిపోయారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చిత్తశుద్ధితో కేంద్రంపై ఒత్తిడి తేవాలి. కెసిఆర్‌తో ఉన్న స్నేహం అందుకు దోహదపడాలి. సమైక్య రాష్ట్రంలో భద్రాచలం రెవిన్యూ డివిజన్ 1959కి పూర్వం ఆంధ్ర ప్రాంతంలోని తూర్పుగోదావరి జిల్లాలో ఉండేది. అప్పటికి జిల్లా కేంద్రం కాకినాడుకు ఇప్పటివలె రహదారులు అభివృద్ధి చెందకపోవడంతో పరిపాలనా సౌలభ్యం, రహదారి సంబంధాలు గిరిజనులకు మౌలిక సదుపాయాలు మెరుగుపరిచే లక్ష్యంతో భద్రాచలం డివిజన్‌ను ఖమ్మం జిల్లాలో కలిపారు. గోదావరి జలాలు తరలింపునకు సంబంధించి దుమ్ముగూడెం అత్యంత కీలకమైన ప్రాంతం. దుమ్ముగూడెం-నాగార్జున సాగర్ టెయిల్‌పాండ్ రిజర్వాయర్ ద్వారా నాలుగు టిఎంసిలు, మరో రెండు టిఎంసిలు పోలవరం నుంచి పులిచింతల ద్వారా నాగార్జునసాగర్‌కు ఉమ్మడి రాష్ట్రంలో ప్రతిపాదనలు చేశారు. పోలవరం ఏడు ముంపు మండలాలు ఆర్డినెన్స్ ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేసినపుడే మొత్తం భద్రాచలం రెవిన్యూ డివిజన్‌ను యథాతథంగా విలీనం చేసి ఉండవలసింది. ఇప్పుడైనా ఈ పొరపాటును సరిదిద్దాలి. చరిత్ర చూసినట్లయితే తెలంగాణలో భద్రాచలం ఉండడం పూర్తిగా అసంబద్ధం. బ్రిటిష్ వారి పాలనలో 1768 నుంచి 1947 వరకు గోదావరి జిల్లాలో మద్రాసు ప్రెసిడెన్సీలో భాగంగానే భద్రాచలం రెవిన్యూ డివిజన్ ఉంది. ఆగస్టు 12, 1765న మొగల్ చక్రవర్తి రెండవ షా ఆలం ఒక గ్రాంటు ద్వారా, భద్రాచలంను బ్రిటిష్ వారికి ధారాదత్తం చేశారు. భద్రాచలం జమీందార్ బ్రిటిష్ వారికి లెవీ రూపేణా రూ. 21,090 కప్పం కడుతూ ఉండేవారు. అయితే తెలంగాణవాదులు చెబుతున్న వాదన ఏమంటే భద్రాచలం డివిజన్ కుతుబ్‌షాహీల రాజ్యంలో ఉండేది అని. అయితే వారు గ్రహించవలసిందేమంటే కుతుబ్‌షాహీల రాజ్యంలోనే భద్రాచలంతో పాటు కోస్తాంధ్ర ప్రాంతం కూడా ఉంది. మచిలీపట్నం పోర్టు కుతుబ్‌షాహీల ప్రధాన ఓడరేవుగా ఉండేది. అంతేకాదు ఆ కాలంలో మొత్తం ఆంధ్ర, డెక్కన్, ఆర్కాట్‌లను మొగలులు, నిజామ్ రాజులు పాలించారు. ఈస్ట్ ఇండియా కంపెనీ పాలనకు ముందు మాత్రమే భద్రాచలం కోస్తా జిల్లాలతో పాటు నిజాం రాజుల అధీనంలో ఉండేదన్న వాస్తవాన్ని విస్మరించకూడదు. బహుశా ఈ చారిత్రక వాస్తవాలు తెలిసినందుననే తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ భద్రాచల రామచంద్రస్వామి దేవాలయం, భద్రాచలం పట్టణం అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేసి పూర్తిగా యాదాద్రి అభివృద్ధిపైనే దృష్టి పెట్టి అక్కడే నిధులు వెచ్చించారు. భద్రాచలం తెలంగాణలో ఉండగా చుట్టూ ఉన్న ప్రాంతం మొత్తం ఏపీలో ఉంది. భద్రాచల దేవాలయ గుడి మాన్యాలన్నీ ఆంధ్రాలోని తూర్పుగోదావరి జిల్లాలో ఉండిపోయాయి. గుండాల భద్రాద్రి యాత్రలో తీర్థస్థలం. గుండాలలో ఉష్ణగుండం ఆంధ్రాలో ఉంది. దండకారణ్యంలో రామాయణ ఘట్టాలు కొన్ని తెలంగాణలో ఉండడం టూరిజం అభివృద్ధికి విఘాతం. భద్రాద్రి టెంపుల్ టౌన్‌కు నాలుగు కి.మీల దూరంలో ముఖ్యమైన పంచాయతీలు రెండు రాష్ట్రాలలో విడివడి వేరయిపోయాయి. రాష్ట్ర విభజన అనంతరం స్థానికులు భద్రాచలాన్ని ఆంధ్రలో కలపాలని రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు వినతులు సమర్పించారు. అశ్వారావుపేటకు సమీపంలోని జీలుగుమిల్లు వద్ద ఓకెఎం రాయి మారుస్తుండడంతో తరచూ వివాదం జరుగుతోంది. విద్య, వైద్యం, మౌలిక వసతుల పరంగా ఏజెన్సీ గిరిజనులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతేకాకుండా పోలవరం ప్రాజెక్టు దీర్ఘకాల ప్రయోజనాల రీత్యా భద్రాద్రి టెంపుల్ టౌన్, దుమ్ముగూడెం సహా 1959కి పూర్వం ఏపీలోని తూర్పుగోదావరి జిల్లాకు చెందిన ప్రాంతం ఆంధ్రలో కలపడమే ఉత్తమమైన శాశ్వత పరిష్కారం. ఈ పరిస్థితులన్నీ బేరీజు వేసి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ భద్రాచలాన్ని ఆంధ్రాలో విలీనం చేసే విధంగా చూడాలి. భద్రాద్రి కేంద్రంగా సమీపంలోని రంపచోడవరం తదితర ఏజెన్సీ ప్రాంతాన్ని కలుపుతూ భద్రాద్రి జిల్లా చేస్తే ఈ ప్రాంతం టూరిజం పరంగా అభివృద్ధి చెంది అటవీ ఉత్పత్తుల వ్యాపారం ద్వారా గిరిజనులకు ఉపాధి లభిస్తుంది. భద్రాద్రి ఆధ్యాత్మిక కేంద్రంగా, యాత్రాస్థలిగా అందాలు చిందించే దట్టమైన అడవులు, పరవశింపజేసే గోదావరి సుందర దృశ్యాలు కలిగిన మొత్తం ప్రాంతం ఒక ప్రాజెక్టుగా రాష్ట్ర-కేంద్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించి టూరిస్ట్ సర్క్యూట్‌గా అభివృద్ధి చేయాలి. కెసిఆర్ శుష్క వాగ్దానాలతో నిరాశకు గురైన భద్రాద్రి ప్రజల మనసులను జగన్ గెలుచుకుని భద్రాచలం, ఏజెన్సీ ప్రాంతాలకు న్యాయం చేయాలి. చిత్తశుద్ధితో ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయాలి. జగన్, కెసిఆర్ కేంద్ర ప్రభుత్వంతో వెంటనే సంప్రదింపులు జరపాలి.

# సమాఖ్య స్ఫూర్తికి సమాధి




దేశపాలన సమాఖ్య స్ఫూర్తితో నడుస్తుందా? తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాలు రూపొందించిన గణతంత్ర దినోత్సవ శకటాలను కేంద్ర ప్రభుత్వం తిరస్కరించడాన్ని ఎలా అర్థం చేసుకోవాలి? ఇది, బీజేపీయేతర పార్టీల పాలనలో ఉన్న ఆ రాష్ట్రాలపై కేంద్రం దాడిగానే ప్రజలు భావించడంలో ఆశ్చర్యం లేదు. రాజ్యాంగ ప్రమాణాలు, నియమాలకు విరుద్ధంగా రాష్ట్రాల హక్కులను బలహీనపరుస్తుండడంపై పలువురు ప్రతిపక్ష ఎంపీలు పార్లమెంటు ప్రస్తుత సమావేశాల్లో మోదీ ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. భారత సమాఖ్య విధానంపై ప్రప్రథమ ప్రధాన దాడి 1959లో కేరళలో ఇఎంఎస్ నంబూద్రిపాద్ నాయకత్వంలోని కమ్యూనిస్టు ప్రభుత్వంపై జరిగింది. అధికరణ 356 (రాష్ట్ర ప్రభుత్వాలను రద్దు చేయడంలో కేంద్ర ప్రభుత్వ అధికారాలను వివరిస్తుంది)ను ఉపయోగించడం ద్వారా, ప్రజాస్వామ్యబద్ధంగా అధికారంలోకి వచ్చిన తొలి కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేశారు. ఆ రాజ్యాంగ అక్రమాన్ని ప్రోద్బలించినవారు కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిరాగాంధీ, కేంద్ర హెూం మంత్రి గోవింద్ వల్లభ్ పంత్. నాడు ప్రధానమంత్రిగా ఉన్న జవహర్‌లాల్ నెహ్రూ సమున్నత చరిత్రకు అదొక కళంకంగా మిగిలిపోయింది. నెహ్రూ ప్రధానమంత్రిగా ఉన్న 17 ఏళ్ళ కాలంలో అధికరణ 356ను మొత్తం ఎనిమిదిసార్లు ప్రయోగించారు. ఇందిరాగాంధీ ప్రధానమంత్రి అయిన తరువాత ఆ అధికరణను తరచుగా ఉపయోగించారు. ఒక అంచనా ప్రకారం ఇందిర ప్రధానిగా ఉన్న రెండు కాలాల (తొలుత 1966 77బీ పిదప 198084 సంవత్సరాల మధ్య)లోనూ అధికరణ 356ను మొత్తం 50 సార్లు ప్రయోగించారు. సంవత్సరానికి సగటున 3 సార్లు కంటే ఎక్కువగా '356' అమలులోకి వచ్చింది. ముఖ్యంగా రెండు దశలలో అధికరణ 356ను నిర్నిరోధంగా ఉపయోగించారు. తొలుత 197071లోనూ, మలిసారి 1980లోనూ అది జరిగింది. 1969లో భారత జాతీయ కాంగ్రెస్‌లో చీలిక అనంతరం రాష్ట్ర ప్రభుత్వాలలో తన వర్గానికి ఆధిపత్యం సమకూరేందుకు ఇందిర సకల ప్రయత్నాలూ చేశారు. 1977లో అధికారాన్ని కోల్పోయి 1980లో మళ్ళీ అధికారంలోకి వచ్చిన ఇందిర కాంగ్రేసేతర రాజకీయ పక్షాల మద్దతుతో నడుస్తున్న వివిధ రాష్ట్ర ప్రభుత్వాలను బర్తరఫ్ చేసేందుకై ఆమె ఆ అధికరణను తరచు ఉపయోగించుకున్నారు. రాజీవ్ గాంధీ ప్రభుత్వం 1989 సార్వత్రిక ఎన్నికలలో ఓడిపోవడంతో భారత రాజకీయాలలో ఇందిర శకం అంతమయింది. రాజీవ్ గాంధీ అధికారంలోకి వచ్చిన దరిమిలా పాతిక సంవత్సరాల పాటు సంభవించిన రాజకీయ పరిణామాలను ఒకసారి సింహావలోకనం చేసుకుంటే ఆ కాలం భారత సమాఖ్య విధానంలో స్వర్ణయుగంగా అభివర్ణించవచ్చు. లైసెన్స్-పర్మిట్‌రాజ్ వ్యవస్థ కూలిపోయింది. సార్వత్రిక ఎన్నికలలో ఏ ఒక్క పార్టీకి పూర్తి మెజారిటీ ఇవ్వకుండా దేశ పౌరులు అపూర్వ ప్రజాస్వామిక వివేకాన్ని ప్రదర్శించారు. అదే కాలంలో ఆర్థిక సంస్కరణలు ప్రారంభమయ్యాయి. పాలనలో సహకార భావన విలసిల్లింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పరం గౌరవించుకున్నాయి. 2014 సార్వత్రిక ఎన్నికలలో బీజేపీ గెలవడంతో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. భారత సమాఖ్య విధానానికి అపాయం వాటిల్లింది. ఏడున్నర సంవత్సరాల మోదీ పాలనలో అధికరణ 356ని ఎనిమిదిసార్లు ప్రయోగించారు. సంవత్సరానికి ఇంచుమించు ఒకసారి దాన్ని ప్రయోగించారు. అధికరణ 356ని ప్రయోగించడమనే ప్రమాణాన్ని ఆధారంగా చూస్తే రాష్ట్రాల హక్కులను గౌరవించడంలో ఇందిర కంటే మోదీయే ఎక్కువ గౌరవప్రదంగా వ్యవహరించారని చెప్పవచ్చు. అయితే పలు ఇతర విధాల మన సమాఖ్య విధానాన్ని ఆయన బలహీనపరిచారని చెప్పితీరాలి. మరే ఇతర ప్రధానమంత్రి కంటే ఆయనే మన సమాఖ్య పాలనకు ఎక్కువ చేటు చేశారు. ఐదు విధాలుగా సాగిన ఆ హానికర పాలనను మరింత వివరంగా చూద్దాం. ప్రధాన విధానాలను, ముఖ్య చట్టాలను వాటిని అమలుపరచవలసిన రాష్ట్రాలను సంప్రదించకుండా రూపొందిస్తున్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం ఇటీవల ఉపసంహరించుకున్న మూడు సాగు చట్టాలే ఇందుకొక ఉదాహరణ. అలాగే విద్య, సహకార సంఘాలు, బ్యాంకింగ్ మొదలైన వాటికి సంబంధించిన నిర్ణయాలను కూడా కేంద్రమే స్వయంగా తీసుకుని వాటిని రాష్ట్రాలపై రుద్దుతోంది. ఇది సమాఖ్య విధాన స్ఫూర్తిని పూర్తిగా మంటగలపడమే కాదూ? రెండోది శాంతిభద్రతలు. ఇది రాష్ట్రాలకు సంబంధించిన అంశం. అయినప్పటికీ మోదీ ప్రభుత్వం ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాల స్వతంత్ర ప్రతిపత్తిని బలహీనపరిచింది. తమ అధికార పరిధిలోని ప్రాంతాలలో స్వతంత్రంగా చర్యలు చేపట్టలేని పరిస్థితిని మోదీ సర్కార్ కల్పించింది. రాజకీయ అసమ్మతిని అణచివేసేందుకు 'ఊపా'ను విచక్షణారహితంగా ప్రయోగించింది. జాతీయ దర్యాప్తు సంస్థకు విస్తృత అధికారాలు కల్పించింది. రాష్ట్రాలను సంప్రదించడం ద్వారా దేశాన్ని కలసికట్టుగా నడిపించేందుకు కొవిడ్ ఉపద్రవం ఒక అవకాశాన్ని కల్పించింది. అయితే మోదీ ప్రభుత్వం మొదటి నుంచీ ఏకపక్షంగా వ్యవహరించింది. మధ్యప్రదేశ్‌లో బీజేపీ ప్రభుత్వం ప్రమాణస్వీకారం చేసేంతవరకు కొవిడ్‌ను ఒక మహమ్మారిగా ప్రకటించడాన్ని వాయిదా వేసింది. ఆ తరువాత కేవలం నాలుగు గంటల వ్యవధిని మాత్రమే ఇచ్చి లాక్‌డౌన్ ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వాలను మాత్రమే కాదు, కేంద్రమంత్రి మండలిని కూడా సంప్రదించకుండానే లాక్‌డౌన్‌ను ప్రకటించారు లాక్‌డౌన్‌తో పాటు 'జాతీయ విపత్తు నిర్వహణ చట్టం' (ఎన్‌డిఎమ్‌ఏ)ను కూడా ప్రయోగించారు. ఈ విషయంలో కూడా రాష్ట్ర ప్రభుత్వాలను సంప్రదించనే లేదు. మూడోది -తనను వ్యతిరేకిస్తున్న రాజకీయ పక్షాలు, రాష్ట్ర ప్రభుత్వాలను బలహీనపరిచేందుకు సిబిఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మొదలైన దర్యాప్తు సంస్థలను ఉపయోగించుకుంటుంది. నాలుగోది- తనను వ్యతిరేకిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలపై ఒక పద్ధతి ప్రకారం దాడి చేసేందుకై ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల మద్దతును మోసపూరిత పద్ధతులలో కూడగట్టుకునేందుకు మోదీ సర్కార్ ప్రయత్నిస్తోంది. స్వతంత్ర భారత ఐఏఎస్, ఐపీఎస్ వ్యవస్థల స్రష్ట సర్దార్ వల్లభ్ భాయి పటేల్. ఆ అధికారులు పాలనా దక్షత కలిగివుండి కేంద్రం, రాష్ట్రాల మధ్య వారధులుగా ఉండాలని ఆయన భావించారు. అధికారంలో ఉన్న రాజకీయ నాయకుల స్వార్థపర ఆదేశాలకు అనుగుణంగా కాకుండా రాజ్యాంగానికి నిబద్ధమై ఆ అధికారులు నిర్ణయాలు తీసుకోవాలని సర్దార్ పటేల్ నిర్దేశించారు. ఇప్పుడు ఆయన స్థానంలో ఉన్న పెద్ద మనిషి తన అధికారుల నుంచి వ్యక్తిగత, సైద్ధాంతిక విధేయతను డిమాండ్ చేస్తున్నారు. బెంగాల్, మహారాష్ట్ర తదితర బీజేపీయేతర ప్రభుత్వాల పాలనలో ఉన్న రాష్ట్రాలలోని ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై కేంద్రానికి అనుకూలంగా వ్యవహరించేలా ఒత్తిడి చేస్తున్నారు. కేంద్ర రాష్ట్ర సంబంధాలలో సామరస్యం కొరవడేలా చేస్తున్నారు. మరింత స్పష్టంగా చెప్పాలంటే రాజ్యాంగబద్ధ పాలన భావనకు విరుద్ధంగా మోదీ సర్కార్ వ్యవహరిస్తోంది. ఐదోది- ప్రధానమంత్రి వ్యక్తిపూజను పెంపొందించడం. భారత్ (రాష్ట్రాలు, కేంద్రం సమాన భాగస్వాములుగా ఉన్న) ఒక సమాఖ్య రాజ్యం అన్న భావనను బలహీనపరుస్తోంది. విద్యావైద్యాలు, సాంఘిక సంక్షేమం మొదలైన రంగాలకు సంబంధించిన పథకాలు, కార్యక్రమాల అమలును నరేంద్రమోదీతో వ్యక్తిగతంగా ముడిపెట్టడం ప్రజాస్వామ్య విరుద్ధం. మోదీ నియంతృత్వ వైఖరికి అది అద్దం పడుతోంది. మోదీ వ్యక్తి పూజ రాష్ట్రాలపై గుర్తించని ఆర్థిక భారాన్ని కూడా మోపుతోంది. పిఎమ్ -కేర్స్ ఫండ్‌నే తీసుకోండి. అదంతా ఒక గోప్య వ్యవహారం. జవాబుదారీతనం పూర్తిగా కొరవడిన ఆ ఫండ్ సమాఖ్య విధాన సూత్రానికి పూర్తి ఉల్లంఘన. ఈ ఫండ్‌కు వివిధ కార్పొరేట్ కంపెనీలు ఇస్తున్న విరాళాలకు 'కార్పొరేట్ సామాజిక బాధ్యత' కింద పన్ను మినహాయింపు ఇస్తున్నారు. అయితే ప్రతి రాష్ట్రంలోనూ ఉన్న ముఖ్యమంత్రి సహాయక నిధికి వచ్చే విరాళాలకు అటువంటి పన్ను మినహాయింపు ఏదీ లేదు. ఇందిరాగాంధీతో పోల్చితే నరేంద్ర మోదీ అధికరణ 356ను తక్కువగానే ఉపయోగించారు. అయితే న్యాయబద్ధంగా దేశంలో అంతర్భాగంగా ఉన్న ఒక రాష్ట్రాన్ని రద్దు చేసిన ఒకే ఒక్క ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. ఈ అపూర్వ గౌరవం ఆయనకే సొంతం సుమా! గతంలో కేంద్ర పాలిత ప్రాంతాలుగా ఉన్న గోవా, అరుణాచల్, నాగాలాండ్, మణిపూర్, త్రిపుర, హిమాచల్‌లు ప్రస్తుతం రాష్ట్ర ప్రతిపత్తితో వర్ధిల్లుతున్నాయి. ఇందుకు భిన్నంగా, తొలి నుంచీ ఒక రాష్ట్రంగా ఉన్న జమ్మూ-కశ్మీర్‌ను రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించారు. మోదీ ప్రభుత్వ దురహంకారానికి ఇదొక నిదర్శనం. భారత ప్రధానమంత్రి ఒకరు మన సమాఖ్య విధానంపై చేసిన అత్యంత అనాగరిక దాడి అది. కశ్మీర్ యేతర రాష్ట్రాల హక్కులనూ బలహీనపరచడంలో అధికరణ 356ను కాకుండా ఇతర సాధనాలను మోదీ సర్కార్ ఉపయోగించుకుంది. లక్ష్య పరిపూర్తిలో సఫలమయింది కూడా. మీడియా మద్దతును నయాన భయాన పొందడం, న్యాయవ్యవస్థను వశపరచుకోవడం, మన అత్యుత్తమ విశ్వవిద్యాలయాలను నిర్వీర్యపరచడం, సాయుధ బలగాల రాజకీయాకరణ, మెజారిటీవాద సంస్కృతిని పెంపొందించడంతో పాటు మన దృఢ సమాఖ్య వ్యవస్థను బలహీనపరచడం నరేంద్ర మోదీ నేతృత్వంలోని నవ భారత్ సాధించిన ప్రధాన విజయాలలో ఒకటి.

## బెదరం...చెదరం

ఎవరో ఎగరమంటే ఎగరడానికీ
వీధుల్లో అరవడానికీ వారేం కిరాయి
జెండాలు మోసే తురాయిలు కారు
చదువు లేకనే పదవులందే మంత్రులూ
కారు
విద్యార్హతలతో నెగ్గి కొలువైన ఉద్యోగులు
చెప్పిన మాట తప్పి మడమ తిప్పితేనే
కుప్పిగంతుల వంకర తోకలు సరి చేస్తూ
సమ్మె కట్టారూ పోరుబాట పట్టారు
వారు ఎన్నికల వాగ్దానాల మూట విప్పి
సంధించే శరాలకు మతి చలించి
ఆడలేక ఓటి మద్దెల మాటలు
జారుతున్నారు

శ్రమకు పెట్టే కోతే సిరిపరుల సంపద
కోత గుండె కోతైతే లేచేదే శ్రముల
పిడికిలి
కోత తగ్గింపుకూ శ్రమ వాటా పెంపుకూ
కష్ట జీవులు పట్టే ఆయుధమే సమ్మె
చికాగో సమ్మె రక్తపాత చిహ్నమే ఎర్రజెండా
అందుకే అదంటే సిరిపరులకే కాదు
వారి కాపరులకూ కలవరం, కంపరం
ఎర్రగుడ్డ చూస్తే దొంగబిడ్డ బెదురు గొడ్డేగా

ఎన్నికల ముందు అన్నలైన టీచర్లను
ఇప్పుడు దున్నల్లా చూస్తున్నారా?
గృహం, స్కూళ్లను బందెలదొడ్లుగా చేసి
పోలీసులతో నిర్బంధాలకు దిగారు
గుర్తుంచుకోండి టీచర్లంటే
ప్రేమతో బోధించే గురువులే కాదు
దారి తప్పితే దండించడమూ తెలిసినోళ్ళు
మాట తప్పకుండా, మడమ తిప్పకుండా
నువ్వు విన్నావూ నువ్వున్నావూ
అనిపించుకో.

## ఎవరిదీ చరిత ?

ఎవరిదీ చరితా !
ఎవరిదీ భవితా ?

సాగుమట్టికి పట్టం గట్టిన
సాలుపోసిన చేతులెవరివి?
దుక్కి పశువుల కాలిముద్రల్లో
దు:ఖం మరచిన కన్నులెవరివి?

మూగచూపులను ముద్దుగ చూసే
రాగ భావాల ప్రేమలెవరివి?
సింధునగరిలో ఎద్దు కొమ్ములకు
ముద్దుపెట్టిన పెదవులెవరివి?

ఎర్రటి ఎండా.. నల్లని మేఘం
రాగం తీసిన చల్లని గాలి
మెరుపూ, ఉరుమూ సంరంభంలో
చినుకుల.. జల్లుల చిత్రపు నడక!
గలగల జలజల నవ్వులలోన
వేకువ వెన్నెల విత్తన శిశువు!
కిలకిల కిలకిల మొలకల నవ్వులు
మట్టికి వెలుతురు.. రైతుకు సంపద!

కత్తులెప్పుడూ దుక్కులు దున్నవు
అణచివేతలో మొక్కలు మొలవవు!
శాసనాలలో ఆకుపచ్చని
వాసనలెప్పుడూ పరిమళించవు!

నేలపొరలలో విరిసిన చరితిది
వేల తరాలు మురిసిన చరితిది!
హలాలు దున్నిన పొలాల చరిత
పొలాల పండిన పంటల చరిత!

మట్టిబెడ్డల్లో పుట్టిన అన్నం
కళ్లకు గట్టిన కథనం చరిత!
మారని చరిత మార్చని చరిత
పరిశీలిస్తే ప్రపంచ చరిత!

# విశాఖ ఉక్కు ఉద్యమానికి ఏడాది

రాజమహేంద్రవరం : ప్రజాపాలన ప్రతినిధి: సబ్ కలెక్టర్ ఆఫీసు దగ్గర కార్యక్రమం తదుపరి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో సీఐటీయూ జిల్లాకార్యదర్శి ఎస్. ఎస్. మూర్తి,సిపిఎం నగర కార్యదర్శి బి.పవన్,ఏ ఐ టి యు సి జిల్లా కార్యదర్శి తోక ప్రసాద్,సిపిఐ నగర కార్యదర్శి నల్లా రామారావు ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు జోజి మాట్లాడారు. నాయకులు మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ ను నూరు శాతం అమ్మాలని కేంద్ర బీజేపీ ప్రభుత్వం 27-01-2021 న తీర్మానించింది. రాష్ట్రానికే తలమానికంగా ఉన్న స్టీల్ ప్లాంట్ ను అమ్మాలనే నిర్ణయం ఆపాలని




నిరసన పెల్లుబికి స్టీల ప్లాంట్ వద్ద రిలే నిరాహారదీక్ష శిబిరం ఫిబ్రవరి 12 నాటికి సంవత్సర కాలం పూర్తి అయింది. విశాఖ స్టీల్ ప్లాంట్ లో కరోనాకు బలి అయ్యి 150 మంది ఆహుతి అయ్యారు. కరోనా క తో ర నియమాల తో రిలే నిరాహారదీక్ష కొనసాగుతుంది. విశాఖస్టీల్ ప్లాంట్ కు సొంత గనులు లేనందున ఏడాదికి రూ. 3 వేల కోట్లు అదనపు భారం అవుతుంది కాబట్టి తక్షణమే సొంతగనులు కేటాయించాలని .కేంద్ర ప్రభుత్వం కేవలం 5 వేల కోట్లు మాత్రమే పెట్టుబడి పెట్టింది కానీ విశాఖా స్టీ ల్ ప్లాంట్ ఇప్పటికే 44 వేల కోట్ల రూపాయలు పన్నులు,డివిడేండ్లు రూపం లో ప్రభుత్వానికి చెల్లించింది. 22 వేల ఎకరాల్లో 33 వేల మందికి ప్రత్యక్షంగా ఉపాధి కల్పిస్తుంది అని,సుమారు 2 లక్షల కోట్ల విలువగల స్టీల్ ప్లాంట్ ను 100% అమ్మలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని అలాగే ఆంధ్రప్రదేశ్ లో,బ్యాంకులు, విద్యుత్,రక్షణ,రైల్వే,ఆయిల్, పరిశ్రమలతో సహా కేంద్ర ప్రభుత్వ రంగ పరిశ్రమలను అమ్మలనే ప్రయత్నాలను మేము వ్యతిరేకిస్తున్నామని, ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం ప్రకారం కేంద్ర ప్రభుత్వం అంగీకరించిన ప్రత్యేక హోదా,మేజర్ పోర్ట్,స్టీల్ ప్లాంట్,రైల్వే జోన్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని,విశాఖ స్టీల్ ప్లాంట్ తో సహా కేంద్ర ప్రభుత్వ పరిశ్రమలను అమ్మే ప్రయత్నాలన్నింటిని విరమించుకొనే వరకూ పోరాడతామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ వైస్ ప్రెసిడెంట్ బి.పూర్ణిమరాజు,ఎస్ ఎఫ్ ఐ.జిల్లా అధ్యక్షులు ఎన్. రాజా. నగర అధ్యక్షులు వి.రాంబాబు.ఏ ఐ టి యు సి నగర అధ్యక్షులు రాంబాబు,ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు కోరాడ అప్పారావు,దుర్గా రావు, ఏస్.రాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ స్థాయి నుంచే ఉద్యమాలు చేపట్టాలి

### సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్



చిలకలూరిపేట: (ప్రజా పాలన)ప్రజలతో మమేకమై, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ కోరారు. భారత కమ్యూనిస్టు పార్టీ వేలూరు గ్రామ శాఖ కమిటీ సమావేశం బొంత ధనరాజ్ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జంగాల అజయ్ కుమార్ మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు గడుస్తున్నా గ్రామాల్లో ఒక్క అభివృద్ధి పని చేపట్టలేదన్నారు. ఫలితంగా ప్రజల్లో ప్రభుత్వం పట్ల అసంతృప్తి పెరుగుతోందన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రజలతో మమేకమై గ్రామ స్థాయి నుంచే ఉద్యమాలు చేపట్టాలని నాయకులకు సూచించారు. ప్రజలను సంఘటితం చేసేందుకు నడుం బిగించాలన్నారు. గ్రామస్థాయిలో సామాజిక సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని, గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు ప్రతి ఒక్కరూ ప్రయత్నించాలని సూచించారు. సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ సుభాని ,వేలూరు గ్రామ కార్యదర్శి కందిమళ్ల వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ బొంత తిరుపతయ్య,రైతు సంఘం కార్యదర్శి తాళ్లూరి బాబురావు, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి చౌటుపల్లి నాగేశ్వరరావు, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సిద్ధేంద్రయోగి మందిరం వార్షికోత్సవం



పామర్రు,ప్రజాపాలన ప్రతినిధి ఫిబ్రవరి 12:అత్యంత వైభవంగా కూచిపూడి నాట్యానికి ఆది గురువైన సిద్ధేంద్ర యోగి మందిరం వార్షికోత్సవం. గ్రామోత్సవ వేడుకల్లో పాల్గొన్న అతిథులు..కూచిపూడి నాట్యం లో లబ్దప్రతిష్టులైన నాట్యాచార్యులు ఒకవైపు .నాట్య విద్యార్థులు మరొకవైపు మంగళ వాయిద్యాల హోరు, ప్రార్థనా గీతాలు ఆలపిస్తుండగా నిర్వహించిన గ్రామోత్సవ వేడుకలు ఆకట్టుకున్నాయి.. కూచిపూడి నాట్యాచార్యుల మూలపురుషుడైన సిద్ధేంద్ర యోగి దేవాలయ వార్షికోత్సవం సందర్భంగా. శనివారం అంగరంగ వైభవంగా కార్యక్రమం ప్రారంభమైంది.. శ్రీ సిద్ధేంద్రయోగి కార్యాలయం, యక్షగాన కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ సిద్ధేంద్రయోగి నాటకోత్సవాలు కు తరలి వచ్చిన నాట్యాచార్యుల తో, శిష్యులతో, అతిథులతో కూచిపూడి గ్రామం ఆనందడోలికల్లో మునిగి తేలింది.. ఈ సందర్భంగా పంచామృత అభిషేకాలు, నూతన వస్త్ర సమర్పణ, ప్రత్యేక పూజలను నిర్వహించారు. సందర్భంగా కూచిపూడి పతాకావిష్కరణ మాజీ మంత్రి మండలి బుద్ధ ప్రసాద్ ఆవిష్కరించారు. అదేవిధంగా నాట్య లెజెండ్ లో ఒకరైన పద్మభూషణ్ డాక్టర్ వెంపటి చినసత్యం విగ్రహానికి పూలదండవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్ తో పాటు మచిలీపట్నం ఆర్ డి ఓ ఎంఎన్. ఎస్ కెఖాజావలి, అవనిగడ్డ డిఎస్పీ మహబూబ్ బాషా ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు.

## రమా సహిత సత్యనారాయణ స్వామి 69వ బ్రహ్మోత్సవాలు



గుడివాడ,ప్రజాపాలన ప్రతినిధి ఫిబ్రవరి12: గుడివాడ నియోజకవర్గం గుడ్లవల్లేరు లో రెండో అన్నవరం గా పిలవబడే రమా సహిత సత్యనారాయణ స్వామి 69వ బ్రహ్మోత్సవాలుగుడ్లవల్లేరు లో మరో రెండు అన్నవరం గా పిలవబడే శ్రీ రమాసహిత సత్యనారాయణ స్వామి 69వ వార్షికోత్సవా ఉత్సవాలు గుడ్లవల్లేరు మండలం చుట్టుపక్క గ్రామాల భక్తులు తరలి వచ్చి స్వామివారి పూజలు చేయడం జరిగింది స్వామి వారి విశిష్టత గురించి గుడి అర్చకులు భక్తులకు తెలిపారు. ప్రతి ఒక్కరు కూడా భక్తులు అందరూ కూడా కరోనా దృష్ట్యా మాస్కులు ధరించి దేవస్థానానికి రావాలని దేవస్థాన కమిటీ కోరింది. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ కి అంతరాయం కలగకుండా పోలీస్ సిబ్బంది వారి విధులు నిర్వహించారు.

## చంద్రబాబుకు స్వాగతం పలికిన సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు




గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి ఫిబ్రవరి12: పశ్చిమ గోదావరిజిల్లా దెందులూరు దివంగత శాసనసభ్యులు గారపాటి సాంబశివరావు కుటుంబసభ్యులను పరామర్శించటానికి ఈరోజు సాయంత్రం రోడ్డు మర్గాన బాపులపాడు మండలం బొమ్ములూరు నుంచి కంద్రికమీదుగా నాయుడుగూడెం వెళ్తున్న టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు బొమ్ములూరు క్రాస్ రోడ్ వద్ద వేచివున్న సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు ను చూసి స్వయంగా కాన్వాయ్ అపి కారులోంచి దిగి భుజంతట్టి పలకరించి నీరు చెట్టు పెండింగ్ బిల్లులు ఎంతవరకు వచ్చాయని వాకబు చేసారు ఈసందర్భగా ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తం గా సి ఎఫ్ ఎం ఎస్ టోకెన్ పడి 1277 కోట్లు గతనాలుగు సంవత్సరాలు నుంచి ఇవ్వకుండా కక్ష పూరితంగా పెండింగ్ లో పెట్టిందని మీ ఆదేశాల మేరకు టీడీపీ నీరు-చెట్టు ఫిర్యాదుల విభాగం గత నాలుగు నెలలుగా విశేషం గా కృషి చేయటం వల్ల రాష్ట్రవ్యాప్తం గా పదమూడు జిల్లాలలో నీరు చెట్టు పనిచేసిన రైతులు 864 మంది గౌరవ హైకోర్టు ను ఆశ్రయించగా ఇప్పటివరకు రైతులు వేసిన 62 రిట్ పిటీషన్ల కు సంబంధించి నాలుగు వారాలలో సుమారు 55 కోట్లు బిల్లులు చెల్లించమని హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చిందని వీటి గడువు రేపటితో పూర్తవుతుందని అనే విషయాన్నీ చంద్రబాబు దృష్టికి తీసుకు వచ్చినట్లు తెలిపారు. దీనిమీద టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారు స్పందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం బిల్లులు చెల్లించక పోతే అవసరమైతే ధిక్కార పిటీషన్ వేసి నీరు-చెట్టు పనులు చేసిన రైతులకు ఆఖరి రూపాయి అందే వరకు కృషి చేయాలని సూచించారని తెలిపారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి వేముల పల్లి శ్రీనివాసరావు , బాపులపాడు మండల టీడీపీ అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు ,ప్రధాన కార్యదర్శి పుట్టా సురేష్ , మండల తెలుగు యువత అధ్యక్షులు కలపాల సూర్యనారాయణ, మండల దేశం నాయకులు అట్లూరి శ్రీనివాస్, వడ్డేల్లి లక్ష్మి, సూరపనేని రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## హాస్టళ్లను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్సీ కమిషన్ సభ్యులు



భీమవరం, ఫిబ్రవరి 12 (ప్రజాపాలన ప్రతినిధి) : వసతి గృహాల్లోని విద్యార్థినీ విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాలను పరిశీలించి వారికి ఎటువంటి ఇంబ్బందులు లేకుండా చూడవలసిన బాధ్యత వసతి గృహాల వార్డెన్లదేనని రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు చెల్లెం ఆనందప్రకాష్ అన్నారు. భీమవరం పురపాలక సంఘం పరిధిలోని గునుపూడి ఎస్సీ కళాశాల బాలికల వసతి గృహం, శివరావుపేట ఎస్సీ బాలుర వసతిగృహాలను శని వారం ఎస్సీ కమిషన్ సభ్యులు ఆకస్మిక తనిఖీచేశారు. వసతిగృహంలో కల్పిస్తున్న సదుపాయాలను, గదులను, టాయిలెట్లను, త్రాగునీటిని, వంటగది, వాటర్ ట్యాంకులను ఆయన పరిశీలించారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. శివరావుపేట ఎస్సీ బాలుర వసతి గృహం శిథిలావస్థకు చేరి పెచ్చులు ఊడి పడుతున్నాయి అని విద్యార్థులు తెలపడంతో ఏ.యస్.డబ్ల్యు.వో వెంకటేశ్వరరావుపై ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. నెలకు రూ 45వేలు అద్దె చెల్లించి ఇటువంటి భవనం ఎందుకు తీసుకున్నారని ఫిబ్రవరి నెలాఖరుకు మంచి భవనంలోకి మార్చాలని ఫోన్లో జిల్లా అధికారికి ఆదేశాలు జారీచేశారు. ఏ.యస్.డబ్లు.వో రంగబాబు అనారోగ్యంతో ఉండడంతో వసతిగృహంలో పని చేయడం ఇంబ్బంది కనుక జిల్లా కార్యాలయానికి పంపుతానని తెలిపారు. ఈ సందర్భంగా ఆనందప్రకాష్ మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ వసతి గృహంలో విద్యార్థులకు అందిస్తున్న ఆహారం, త్రాగునీటి వసతి, రోజువారీ ఆహార వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నానని తెలిపారు. వీటిపై విద్యార్థులు సంతృప్తి వ్యక్తంచేశారని ఆయన తెలిపారు. మెనూ పరిశీలించడం జరిగిందని వసతిగృహాల్లో సౌకర్యాలు, ఆహారం సంతృప్తికరంగానే ఉన్నప్పటికీ చిన్న చిన్న లోపాలు సరిదిద్దటానికి ఇటువంటి ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తెలియజేయమని తన ఫోన్ నెంబరు విద్యార్థులకు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఇంటిని తలపించేలా ప్రభుత్వ వసతిగృహాలు ఉండాలని ముఖ్య మంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి అశయం, ఆలోచన అని అన్నారు. నాడు - నేడు కార్యక్రమం ద్వారా విద్యా విధానంలో భారీ మార్పులు తీసుకువచ్చి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.యస్.డబ్లు.వో కె.వెంకటేశ్వరరావు, హెచ్.డబ్లు.వోలు యం.చిత్రకుమారి, యల్. రంగబాబు పాల్గొన్నారు.

## నైపుణ్యాలు పెంపొందించుకుంటేనే ఉన్నత శిఖరాలు




గుంటూరు. ప్రజాపాలన : ప్రతి విద్యార్థి పాఠ్యాంశాలతో పాటుగా అదనపు నైపుణ్యాలు పెంపొందించుకుంటేనే ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉన్న సవాళ్లను ఎదుర్కొని రాణించుటకు అవకాశం ఉంటుందని ప్రముఖ బహుళజాతి సంస్థ టీసీఎస్ గ్లోబల్ హెడ్, వైస్ ప్రసిడెంట్ శ్రీనివాస చక్రవర్తి పేర్కొన్నారు. గుంటూరు, పలకలూరు రోడ్డులోని విజ్ఞాన్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ప్రెషర్స్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి శ్రీనివాస చక్రవర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యి, విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఇంజనీరింగ్ విద్యార్థులకు మాదిరిగానే డిగ్రీ విద్యార్థులకు అపారమైన అవకాశాలున్నాయన్నారు. డిగ్రీ విద్యార్థులు అదనంగా సాంకేతిక నైపుణ్యాలపై దృష్టిసారించాల్సి ఉందన్నారు. విజ్ఞాన్ సంస్థల అధినేత లావు రత్తయ్య మాట్లాడుతూ..విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని పట్టుదల, మెలుకువలతో నడుచుకుంటే అనుకున్నది సాధించుకోవచ్చన్నారు. భాషా నైపుణ్యం ఎంతో ముఖ్యమని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో టీసీఎస్ సంస్థకు చెందిన జనరల్ మేనేజర్ అండ్ హెడ్ ఆఫ్ అకడమిక్ ఇంటర్‌ఫేజ్ ప్రోగ్రాం వారు కోడూరు చంద్ర, ప్రిన్సిపాల్ వి. అనురాధ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు అతిథులు బహుమతులు ప్రధానం చేశారు.

## శ్రీ లక్ష్మీ జనార్ధన స్వామి కళ్యాణ మహోత్సవము మరియు రథోత్సవము



రాజమహేంద్రవరం( రూరల్) ప్రజా పాలన ప్రతినిధి: ధవళేశ్వరం గ్రామంలో ప్రముఖ పుణ్య క్షేత్రం అయిన శ్రీ లక్ష్మీ జనార్ధన స్వామి కళ్యాణ మహోత్సవము మరియు రథోత్సవము ఘనంగా జరిగాయి. శనివారం మధ్యాహ్నం 3:15 నిమాషాలకు శ్రీ లక్ష్మీ జనార్ధన స్వామి వారి రథోత్సవము ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాజమండ్రి రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ హాజరై పూజ కార్యక్రమాలు నిర్వహించరూ. అనంతరం నాగేశ్వర్ కొబ్బరికాయ కొట్టి భక్తులతో కలిసి రథోత్సవమును ప్రారంభించారు. చందన నాగేశ్వర్ మాట్లాడుతూ అఖండ గోదావరి నదీ తీరంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మి జనార్ధన స్వామి వారి రథోత్సవము మరియు కళ్యాణ మహోత్సవము ప్రతి ఏటా లాగే ఈనాడు కూడా ఘనంగా నిర్వహహించడం జరుగుతుందని, శ్రీ లక్ష్మీ జనార్దన స్వామి వారి దివ్య కరుణా కటాక్షములు మన అందరకీ ఎల్లవేళలా ఉండాలని అని కోరుకున్నట్లు తెలియజేశారు. రథోత్సవాన్ని తిలకించేందుకు నలుమూల నుంచి వచ్చిన భక్తులతో ధవళేశ్వరం కిక్కిరిసింది. ఈ మహోత్సవములో శాప్ డైరెక్టర్ భీమిరెడ్డి నాగేంద్ర, హితకరిణి సమాజ్ డైరక్టర్ దేవులపల్లి సరితరాణి, తోరటి ప్రభాకర్, సాధనాల శివ,తలారి ప్రసాద్,మెండు రాంబాబు,మెండ రాజేష్ ,కపూర్, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ టి. వరప్రసాద్, ఆలయ ఈఓ శర్మ, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, ధవళేశ్వరం సి.ఐ అడబల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న శాసనమండలి చైర్మన్



ఉండి, ఫిబ్రవరి 12 (ప్రజాపాలన ప్రతినిధి) : ఉండి నియోజకవర్గం లోని కాళ్ళ మండలం ప్రాతళ్ళమెరక గ్రామంలో శనివారం విజయలక్ష్మి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు మరియు ప్రారంభోత్సవాలలో శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేనురాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలలో భాగమైన గ్రామ సచివాలయం, రైతు భరోసా, వైయస్సార్ ఆరోగ్య కేంద్రం, మరియు వైఎస్ఆర్ జగనన్న హౌసింగ్ కాలనీ లే-అవుట్ల ప్రారంభోత్సవాలలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు, ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల వాసుబాబు, క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి సర్రాజు,ఉండి నియోజవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గోకరాజు రాము మరియు స్థానిక శాసనసభ్యులు మంతెన రామరాజులతో కలిసి పాల్గొన్నారు.

## భీష్మ ఏకాదశి పర్వదిన వేడుకలు




గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి, ఫిబ్రవరి12: గుడివాడ కోతి బొమ్మ సెంటర్ వద్ద గల శ్రీ సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం లో భీష్మ ఏకాదశి పర్వదిన వేడుకలు వైభవోపేతంగా జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సామూహిక సత్యనారాయణ స్వామి వారి వ్రతాల్లో 370 మంది జంటలు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేడుకల్లో భాగంగా వేద పండితులు తెల్లవారుజాము నుండి స్వామివారికి విశేష పూజలు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు, వెన్నపూస అలంకారంలో దర్శనమిచ్చిన స్వామివారిని పెద్దసంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. హైందవ ధర్మంలో భీష్మ ఏకాదశికి ప్రత్యేక స్థానం ఉందని ప్రముఖ వేదపండితులు చలమచర్ల మురళీ కృష్ణమాచార్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రంగనాయకమ్మ, మాజీ కౌన్సిలర్ మాదాసు వెంకట లక్ష్మి, వేద పండితులు వల్లూరి కుమార్ పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముదునూరి



నరసాపురం, ఫిబ్రవరి 12 (ప్రజాపాలన ప్రతినిధి) : పట్టణంలోని 6వ వార్డులో శ్రీ యోగ లక్ష్మీ నరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా శనివారం జరిగిన పూజా కార్యక్రమంలో శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన రథోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం నిర్వహించే స్వామివారి ఉత్సవాలలో తనను భాగస్వామిని చేసినందుకు సంతోషంగా ఉందని అన్నారు. ప్రతి సంవత్సరం ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఆలయ అభివృద్ధికి పూర్తిస్థాయిలో కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ప్రతియేటా ఘనంగా ఉత్సవాలను నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గొర్రెల శ్రీను, పార్టీ నేతలు భూసారపు జయప్రకాష్, దొంగ మురళీకృష్ణ, పతివాడ పద్మ మార్కండేయులు, పిల్లా శ్రీను, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్సీ అశోక్ బాబు అరెస్టు అన్యాయం



పామర్రు,ప్రజాపాలన ప్రతినిధి ఫిబ్రవరి 12: తప్పుడు కేసులు బనాయించి అక్రమంగా అరెస్టు కాబడి బెయిల్ ద్వారా విడుదలైన మాజీ ఎమ్మెల్సీ అశోక్ బాబు గారిని వారి స్వగృహంలో పరామర్శించి, తదనంతరం మీడియా సమావేశం నిర్వహించి వైసీపీ ప్రభుత్వం అక్రమ అరెస్టులు, అరాచక విధానాన్ని తీవ్రంగా ఖండించిన పామర్రు నియోజకవర్గం టీడీపీ ఇన్ ఛార్జ్ శ్రీ వర్ల కుమార్ రాజా..

# ఆస్తుల కన్నా ఆప్తులను ఎక్కువ సంపాదించుకున్న డాక్టర్ తాడివలస దేవరాజు

చీరాల : పది రూపాయలు ధర్మం చేస్తే, 10 మంది చెప్పుకోవాలని, ప్రచారం చేసుకోవాలని, తపన పడే ఈ రోజుల్లో ఎన్నో సేవా కార్యక్రమా లు నిర్వహిస్తూ, అతి సామాన్యునిలా సేవ చేసేందుకు, ముందుండే అరుదైన వ్యక్తుల్లో ఒకరు అతనే డాక్టర్ తాడివలస దేవరాజు. కళ్ళముందు కష్టాలను చూస్తూ కష్టాలను అధిగమించి, స్వయంకృషితో పదిమందికి సాయం చేసే స్థాయికి ఎదిగినా, ఒదిగి ఉండాలనే మనస్తత్వం ఉన్న మంచి వ్యక్తి. అంతమాత్రాన అతనేమీ సాదాసీదా వ్యక్తి కాదు.. వైసిపి యువనేత..,అన్ని రంగాల ప్రజలకు ఆత్మీయుడు...,చీరాల శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్....,చీరాల జిల్లా కేంద్ర సాధన సమితి జేఏసీ కన్వీనర్...,నాయి బ్రాహ్మణ సంఘ ప్రతినిధి, గ్రామీణ వైద్యుల సంఘ పరోక్ష ప్రధానసలహాదారు, ఎంతోమంది ఆపన్నులకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు. అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సైతం అతనిని ఆత్మీయునిగా భావించడం, అతని గొప్పతనానికి నిదర్శనం. సహజంగానే అనునిత్యం బిజీగా ఉంటూ, వృత్తిపరంగానే కాకుండా,సామాజిక సేవా కార్యక్రమాలలో అలుపెరగకుండా తలమునకలై ఉంటారు. కానీ ఎక్కడైనా సేవా కార్యక్రమం చేయాలని, సమాచారం తెలిస్తే



చాలు, క్షణాల్లో ఆ ప్రాంతంలో వాలిపోతారు. ఇటీవల ఒక గుడి వద్ద జరిగిన కార్యక్రమంలో మిగిలిన ఆహార పదార్థాలను, పేదలకు పంపిణీ చేయాలనే ఉద్దేశంతో, కొందరు డాక్టర్ దేవరాజుకు సమాచారం అందించారు. వెంటనే డాక్టర్ దేవరాజు చలిగా ఉన్నా,రాత్రి అయినా పట్టించుకోకుండా ఆహార పదార్థాలను, పేదలన్న ప్రాంతంలో తీసుకుని వెళ్లి, స్వయంగా పంపిణీ చేయడం, ఆయనలోని మానవత్వానికి, నిరాడంబరతకు నిదర్శనం. లెక్కలేనన్ని ఉచిత వైద్య శిబిరాలు,ఉచిత మందుల పంపిణీ, పేదలకు దుస్తుల పంపిణీ, అన్నదానం వంటి లెక్కలేనన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉన్నారు. ఇలాగే మరిన్ని సామాజిక సేవాకార్యక్రమాలు చేస్తూ, అందరి అభినందనలు పొందాలని ఆశిద్దాం. తను చదివిన పాఠశాలఅభివృద్ధికి, తన ప్రాంత అభివృద్ధికి చేసిన కృషి,ఎవరు ఎన్నటికీ మరువలేరు. సంపాదించిన దానికన్నా, పేదలకు ఆపద లో ఉన్నవారికి చేయూతనందించేందుకు పెట్టే ఖర్చు ఎక్కువైనా, అవేమీ ఆలోచించకుండా,సామాజిక సేవా దృక్పథంతో ముందుకు వెళ్తున్న, డాక్టర్ తాడివలస దేవరాజును మనసూర్తిగా అభినందిద్దాం.

## కన్నుల పండుగగా అమ్మవారి రంగుల మహోత్సవం



జగ్గయ్యపేట ఫిబ్రవరి 12 ప్రజాపాలన ప్రతినిధి:పెను గంచిప్రోలు శ్రీ గోపయ్య సమేత లక్ష్మీ తిరుపతమ్మ వా ర్ల రంగుల మహోత్సవం ముగించుకొని తిరిగి ప్ర యాణం అయిన సందర్భంగా జగ్గయ్యపేట పట్టణం లో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్ర మంలో పాల్గొన్న వై.యస్.ఆర్ కౌంగ్రెస్ పార్టీ యువ నాయకులు శ్రీ. సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ బా బు,ఈసందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ అ మ్మవారి రంగుల మహోత్సవం కన్నుల పండగ జరిగిం దని, భక్తులు వేలాదిమంది అమ్మవారి దర్శనం చేసు కొని అమ్మ ఆశీస్సులు తీసుకోవడం జరిగింది అని, అ మ్మ వారి ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, మన జిల్లా కే రాష్ట్రంలో ప్రత్యేక స్థానం వచ్చింది అంటే అమ్మవారి ఆలయం మన నియోజకవర్గ పరిధిలోఉం డడం కారణం అని, శ్రీ గోపయ్య తిరుపతమ్మ దివ్య మూర్తుల దివ్య ఆశీస్సులు తమను నమ్మిన భక్తులకు ఎల్లప్పుడూ ఉండాలని, అమ్మవారి కరుణాకటాక్షలు ఎల్లప్పుడూ మన నియోజకవర్గ రాష్ట్ర ప్రజలకు ఉం డాలని మనసారా అమ్మవారిని వేడుకోవడం జరిగిం దని అన్నారు,ఈ కార్యక్రమంలోకెడిసిసి బ్యాంక్ చె ర్మెన్ తన్నీరు నాగేశ్వరరావు,మున్సిపల్ వైస్ చెర్మెన్ తుమ్మల ప్రభాకర్,పట్టణ అధ్యక్షులు చౌడవరపు జగ దీష్,పెనుగంచిప్రోలు ఎంపిపి మార్కాపుడి గాంధీ,పె నుగంచిప్రోలు మండల పారీ అధ్యక్షులు వుట్ల నాగేశ్వ రరావు,ఆకుల నానిబాజి,సామినేని రాము, చారుగుం డ్ల కొండ, ఆలయ చెర్మెన్ ఇంజం కేశవరావు,ఆలయ సంయుక్తఅధికారిశోభారాణి, ముఖ్యనాయకులు, పోలీస్,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కెరీర్ ప్లాన్ పై అవగాహన నిర్వహిస్తానంటున్న పేరెం ట్స్ కమిటీ చైర్మన్ శ్రీనివాసరావు

జగ్గయ్యపేట ఫిబ్రవరి 12 ప్రజాపాలన ప్రతినిధి:రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 14 నుంచి విద్యార్థులకు కెరీర్ ప్లాన్ నిర్వహించబడుతుంది అని ఓ ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమంలోవృత్తుల ఎంపికపై అవగాహనప్రభుత్వ , జడ్పీ , పురపాలక , కార్పొరేషన్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు భవిష్యత్తు కోర్సులు , జీ వితంలో స్థిరపడేందుకు ఎంచుకోవాల్సిన కెరీర్ గు రిం చి అవగాహన కల్పించనున్నారు ఈ నెల 14 నుం చి 19 వ తేదీ వరకు ' కెరీర్ వీక్ ' నిర్వహించ నున్నా రు . ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో 9 , 10 వ తరగ తుల విద్యార్థులకు రోజూ రెండు పిరియడ్లు కె రీర్పై అవగాహన కల్పిస్తారు . 14 న ముందుస్తు పరీక్ష , 19 న తుది పరీక్ష నిర్వహించి వారి ప్రత్యేక సామ ర్థ్యాల్ని అంచనా వేస్తారు . వీటి ఆధారంగా వారు ఏ కెరీర్లో రాణించే అవకాశం ఉందో తెలియజేస్తారు.

## 'గేట్-2022' పరీక్షలకు 226 మంది విద్యార్థులు హాజరు



చీరాల : చీరాల సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజిలో, గేట్ -2022 పరీక్షలు శనివారము నుండి ప్రారంభమైనట్లు కళాశాల అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ శ్రీ ఆర్.వి రమణమూర్తి ఒక ప్రకటనలో తెలియజేశారు."గ్యాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజినీరింగ్" (గేట్)-2022 పరీక్షలను, కళాశాలలో శనివారంనుండి టి.సి.యస్ ఐయాన్ సెంటర్ నందు ఆన్లైన్లో నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రధాన అధ్యాపకులు డా.మొయిద వేణుగోపాలరావు తెలియజేశారు. గేట్ -2022 పరీక్షలు, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, ఖరగ్ పూర్ వారి ఆధ్వర్యములో నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ పరీక్షకు ఐఐటి, చెన్నై నుండి డా.వేణుచంద్ర, డా.పి.వాసంతి పరిశీలకులుగా విచ్చేశారని తెలిపారు. ఈ గేట్ పరీక్షలు ఫిబ్రవరి నెల 5,6 మరియు 12,13 తారీఖులలో నిర్వహిస్తారని తెలిపారు. శనివారం ఉదయం 113 మందికి గాను 96 మంది, సాయంత్రం 155మందికి గాను 130 మంది మొత్తం 226 మంది హాజరైనట్లు తెలిపారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహిం చేందుకు, ప్రిన్సిపల్ డాక్టర్ మొయిద వేణుగోపాలరావు ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. ఈ పరీక్షకు డా.మొయిద వేణుగోపాలరావు, ప్రిసైడింగ్ ఆఫీసరుగా, డా.యస్.వి.డి అనిల్కుమార్ డెప్యూటీ ప్రిసైడింగ్ ఆఫీసరుగా వ్యవహరిస్తున్నారు.

## వికలాంగుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక



పొన్నూరు ఫిబ్రవరి12( ప్రజా పాలన ప్రతినిధి) :పొన్నూరు నియోజకవర్గ వికలాంగుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక శనివారం జరిగింది. అధ్యక్షుడిగా ఎం. సాంబశివరావు, ఉపాధ్యక్షుడిగా షేక్ బాజీ, జనరల్ సెక్రెటరీగా ఏం. రాంబాబు నాయక్, జాయింట్ సెక్రటరీగా దారా రామారావు, ట్రెజరీ గా షేక్ సుభాని లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన కమిటీ సభ్యులను వికలాంగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీలం జ్యోతి బాబు, ఆదిశేషు, శ్రీనివాస గౌడ్ బండారు దుర్గా రావు ,అల్లా బక్షి, గాలి మట్టి కిరణ్ ,నాగుల్ మీరా తదితరులు అభినందించారు.

## శ్రీ ఆంజనేయ స్వామి కి ప్రత్యేక పూజలు చేసిన రెండవ జిల్లా జడ్జి వాసంతి



పొన్నూరు ఫిబ్రవరి12( ప్రజా పాలన ప్రతినిధి) :పొన్నూరు పట్టణం లోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో శనివారం జిల్లా రెండవ న్యాయమూర్తి ఏ. వాసంతి కుటుంబ సమేతంగా వచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. న్యాయమూర్తి వాసంతి కి దేవస్థానం అధికారులతో పాటు అర్చకులు స్వాగతం పలికారు. శ్రీ వీరాంజనేయ స్వామి ఏకశిలా విగ్రహ ప్రతిమను చూసి ఆమె ఆనందించారు. పేద మంత్రోచ్చారణతోప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకం, ప్రసాదాలు న్యాయమూర్తి ఏ. వాసంతికి అందించారు.

## పేదల శ్రేయస్సే ముఖ్యమంత్రి జగన్ లక్ష్యం: మాజీ ఎమ్మెల్యే ఆమంచి



చీరాల : పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల శ్రేయస్సు, వారి సంక్షేమమే లక్ష్యంగా, ముఖ్యమంత్రి జగన్ పలు సంక్షేమ పథకాలను ప్రవే శపెట్టారని, వైయస్సార్సీపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష?మోహన్ అన్నారు. చీరాల నియోజకవర్గ పరిధిలో ముప్పై ఎనిమిది మందికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందిన పది లక్షల నలభై వేల రూపాయల విలువైన చెక్కులను ఆమంచి, అందజేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్ అందిం చిన ఈ సాయాన్ని సద్వినియో గం చేసుకోవాలని కోరారు. ప్రత్యేకించి పేదలకు మెరుగైన విద్య, కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు, ముఖ్యమంత్రి జగన్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. పేదలసంక్షేమమే లక్ష్యంగా,ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎప్పుడూ తపన పడు తుంటారన్నారు.

## జంపని ఖాజా బాబా జెండా ఉత్సవం





పొన్నూరు ఫిబ్రవరి12(ప్రజాపాలన ప్రతినిధి) :జంపని ఖాజా బాబా గౌసే పాక్,అతావుల్లా బాబా నామాలతో జెండా కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో షేక్.సుబాని పాల్గొని బాబా వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దర్గా గురువులు నిజముద్దీన్ బాబా దర్గా మర్యాదలతో షేక్ .సుభాని ని గౌరవించారు. ఈ సందర్భంగా శాలువా పగిడి తో అలంకరించి దీవించారు. ఈ కార్యక్రమంలో దర్గా పెద్దలు షేక్. పెద్ద గఫ్ఫారి తదితరులు పాల్గొన్నారు.

## మధిర నియోజకవర్గం ఎర్రుపాలెం మండలం వెంకటాపురం గ్రామంలో విషాదం

### వివిధ కారణాలతో ముగ్గురు రైతులు మృతి

మధిర ఫిబ్రవరి 12 ప్రజాపాలన ప్రతినిధి మధిర నియోజకవర్గగ పరిధిలో ఎర్రుపాలెం మండలం టిడిపి కార్యకర్తలు పలువురి పరామర్శ రాష్ట్ర తెలుగుదేశంఉపాధ్యక్షులు పలువురు తెలుగుదేశం కార్యకర్తలు శనివారం నాడువారి పార్థీవ దేహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన తెలుగు దేశం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారికి అండగా మేము ఉంటామని తెలుగుదేశం పార్టీ ప్రజలపక్షాన ఉండే పార్టీ కార్యకర్తలకు అండగ్గా ఉండే పార్టీ వారు తెలిపారు ఈ కార్యక్రమంలో రాజుపాలెంటిసి రాష్ట్ర టీడీపీ ఎస్సీసెల్ ఉపాధ్యక్షులు ఎర్రుపాలెం మండల టీడీపీ అధ్యక్షులు దోమందుల సామెయేలు ఖమ్మం జిల్లా టీడీపీ నాయకులు గూడూరు వేంకటేశ్వరరెడ్డి మధిర మండల అర్బన్ రూరల్ టిడిపి అధ్యక్షులు మల్లాది హనుమంతరావు మార్నీడు పుల్లరావు బొగ్గుల సత్యనారాయణ రెడ్డి గ్రామశాఖ అధ్యక్షులు లక్కిరెడ్డి పూర్ణచందర్రావు తెలుగు యువత లక్కిరెడ్డి రామచంద్రరావు గరికపాటి శ్రీనివాసరావు తదితర టీడీపీ నాయకులు. బాధిత మృతుల కుంబాలను ప్రభుత్వం తగిన విధంగా ఆదుకోవాలని నాయకులు కోరారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు



నందిగామ ఫిబ్రవరి 12 ప్రజాపాలన ప్రతినిధి:స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మీటింగ్ హాల్లో నంది గామ పౌర సమాజ ఐక్య సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కురగంటి హనుమంతరావు నిర్వహణలో సమాచార హక్కు చట్టం ఆవశ్యకత అనే అంశంపై ఒ క్కరోజు శిక్షణా తరగతులు నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా కురగంటి హనుమంతరావు మాట్లా డుతూ ప్రజలను ప్రశ్నించే వ్యక్తులుగా ప్రేరేపితులను చేయుటకొరకె పౌర సమాజ ఐక్య సేవా సంఘాన్ని స్థాపించామన్నారు పాలనలో పారదర్శకత ప్రజలకు జవాబుదారీగా నేటి ప్రభుత్వాలు పాలన అందించిన వృడే అవినీతిని అదుపు చేయగలమని ,నిజమైన ప్రజాస్వామ్యాన్ని ఆవిష్కరించుకోగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో.నందిగామ ,కంచికచర్ల ,పెను గంచి ప్రోలు, జగ్గయ్యపేట సమాచార హక్కు చట్టం కార్యక ర్తలు మరియు సంఘసంస్కర్త శ్రీ ప్రతాప్ రెడ్డి , తోట కూర కోటేశ్వరరావు,జూటూరు అప్పారావు ,అయంకి సురేష్ బాబు ,తోటపల్లి సురేష్ ,ఎస్కె అష్రఫ్ అలీ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## హిజాబ్ కు మద్దతుగా పొన్నూరులో భారీ శాంతియుత ర్యాలీ



పొన్నూరు ఫిబ్రవరి12( ప్రజా పలన ప్రతినిధి) కర్ణాటకలో ముస్లిం విద్యార్థిపై కాషాయ దళం వెంబడించి దాడులకు పునుకునే విధంగా జరిగిన సంఘటన కు నిరసనగా పొన్నూరు లో ముస్లిం మహిళల తోపాటు వివిధ మసీదుల పెద్దలు, ముస్లిం యువత పాల్గొని భారీ శాంతియుత ర్యాలీ నిర్వహించారు. బిజెపి ప్రభుత్వం పట్ల వాళ్లు వ్యతిరేక నినాదాలు చేస్తూ మైనార్టీల హక్కులను కాలరాసే హక్కు ప్రజాస్వామ్యంలో ఎవరికీ లేదని హెచ్చరించారు. బిజెపి ప్రభుత్వం గద్దె దిగాలని నినాదాలు చేశారు. మహిళల పట్ల బిజెపి వ్యతిరేక వైఖరిని వారు ఖండించారు. కాషాయ దళం చేసిన అరాచకాన్ని ఖండిస్తూ ఘటనలో ఉన్న అందరికీ శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ జాబ్ కు మద్దతుగా పట్టణంలో భారీ సంఖ్యలో ముస్లిం మహిళలు పాల్గొనడం విశేషం.

## ప్రజాసేవలో ఎస్.పి.ఓ లు



జగ్గయ్యపేట ఫిబ్రవరి 12 ప్రజాపాలన ప్రతినిధి:పది నెలలుగా జీతాలు లేనప్పటికీ కూడా కర్తవ్యమే లక్ష్యం గా, ప్రజా సేవకై అమ్మవారి రంగుల మహోత్సవం కార్యక్రమంలో ఎటువంటి అ వాం ఛ నీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు లో పాల్గున్ని, వారి యొక్క మానవత్వాన్ని చాటుకున్నారు, ప్రతి నెలా సక్రమంగా జీతం వచ్చే వారికే ఇప్పట్లో ఇల్లు గడవడం చాలా ఇ బ్బందిగా ఉన్నప్పటికీ కూడా జీతాలు లేక చాలా ఇ బ్బందులు పడుతున్నప్పటికీ కూడా ఉన్నతాధికారుల ఆదేశాల అనుసారం విధులలో పాల్గొని మా కర్త వ్యాన్ని నిర్వహిస్తున్నామని, ఉన్నతాధికారులు ఇప్ప టికైనా స్పందించి మా జీతభత్యాల పై, మాపై దయ చూపగలరు అని ఎస్ పి ఓ లు కోరుకుంటున్నారు.

## దళితబంధు పథకం గ్రామీణ ప్రాంత ప్రజలు ఉపయోగించుకోవాలి

### మక్కపల్లి స్వరూప శ్రీనివాస్ మేడిపల్లి పిఏసిస్ డైరెక్టర్

ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 12 ప్రజాపాలన ప్రతినిధి :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం యాచారం మండలంలోని దళిత వర్గాలు స్వయం సంవృద్దీ కోసం కుటుంబాల ఆర్థిక అభివృద్ధి కోసం ఉపయోగించుకోవాలని. ఉపాధి పోందలని మేడిపల్లి పిఏసిస్ డైరెక్టర్ మక్కపల్లి స్వరూప శ్రీనివాస్ కోనియాడారు. ఈ పథకం పేదలందరికీ వరంలాంటిదని. మండలం లోని దళితులు దరఖాస్తు చేసుకోని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అందరం ఆర్థిక%శీ%గా అభివృద్ధి చెందితే గ్రామం మండలం జిల్లా రాష్ట్రం దేశం అభివృద్ధి ఆదర్శ వంతమోతాయని తేలిపారు.

## పై ఇంటర్నేషనల్ ఎలక్ట్రానిక్ షాప్ ప్రారంభించిన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్రెడ్డి



ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 12ప్రజాపాలన ప్రతినిధి :రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో పై ఇంటర్నేషనల్ ఎలక్ట్రానిక్స్ ను స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ప్రారంభించిన తెరాస జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే శ్రీ మంచిరెడ్డి కిషన్ రెడ్డి .మున్సిపాలిటీ చేర్మెన్ కప్పరి స్రవంతి చెందు, వైస్ చేర్మెన్ ఆకుల యాదగిరి, కౌన్సిలర్ లు మంద సుధాకర్. సీనియర్ నాయకులు తాళ్ల మహేష్ గౌడ్, కసరమోని మల్లేష్ యాదవ్, మాడపు వేణుగోపాల్ రావు కేవి. రమేష్, చీరాల రమేష్, మరియు తదితరులు పాల్గొన్నారు. యువజన విభాగ అధ్యక్షుడు జెర్కొని రాజు, మేనేజ్మెంట్ లక్ష్మయ్య.

## సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

**వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**



వికారాబాద్ బ్యూరో 12 ఫిబ్రవరి ప్రజాపాలన : సిసి కెమెరాలతో నేరాలను నియంత్రించవచ్చని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. శనివారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 5వ వార్డుకు చెందిన కొత్రేపల్లి లో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను వార్డు కౌన్సిలర్ పలుగుట్ట ప్రవళిక కృష్ణ, ఆధ్వర్యంలో పట్టణ సిఐ రాజశేఖర్ సమక్షంలో సిసి కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదపడ తాయని పేర్కొన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు అదుపులో ఉంటాయని వివరించారు. దోపిడీలు, దొంగతనాలను అరికట్టుటకు నిఘానేత్రాలు ముందు వరుసలో ఉంటాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్ళపల్లి మంజుల రమేష్, కౌన్సిలర్లు అనంత్ రెడ్డి, కొండేటి కృష్ణ, రాజకీయ ప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, పాల్గొన్నారు.

## రాచకొండ సీపీ మహేష్ భగవత్ చేతుల మీదుగా రివార్డ్ అందుకున్న కానిస్టేబుల్ సురమోని నాగేష్



ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 12 ప్రజాపాలన ప్రతినిధి : ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీకి చెందిన సూరమోని నాగేష్ సాగర్ సేవలకు గాను రాచకొండ సీపీ భగవత్ చేతుల మీదుగా రివార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా క్రైమ్ కానిస్టేబుల్ నాగేష్ మాట్లాడుతూ తను ఉద్యోగంలో చేరిన ప్రతిభను గుర్తించి ప్రభుత్వం రివార్డు ఇవ్వడం సంతోషంగా ఉ ందని, ఈ రివార్డు రాకతో ముమ్ముందు మరిన్ని క్లిష్టమైన కేసులను చెదించడానికి ఉత్సాహాన్ని ఇచ్చిందని,తనకు రివార్డునందించిన పోలీసు ఉన్నతాధికారులకు ధన్యవాదాలు తెలిపారు. కార్లు సెల్ఫ్ డ్రైవింగ్కు అద్దెకు ఇచ్చే జూమ్ కార్ల కంపెనీకి చెందిన ఐదు కార్లు వివిధ ప్రాంతాలలో నిందితులు నకిలీ గుర్తింపు, ధ్రువపత్రాలు ఇచ్చి చోరీ చేయడంతో కంపెనీ యజమాన్యం సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.దీంతో చైతన్యపురి పోలీస్ స్టేషన్లోని క్రైమ్ టీం ఇన్స్పెక్టర్ రవికుమార్,సబ్ ఇన్స్పెక్టర్ ముజాఫర్ అలీ, కానిస్టేబుళ్లు ఎస్ నాగేష్, లక్ష్మీకాంత్ రెడ్డి,రాము,శేఖర్, సాయిల మూడు రోజులుగా శ్రమించి చివరికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని,వారి నుండి 5 కార్లు, ఒక బైక్రికవరీ చేశారు.నిందితులను మహేష్, మునావర్,సాయి గా గుర్తించారు.ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ డీసీపీ సన్ ప్రీత్ సింగ్,ఎల్బీ నగర్ ఏసిపి జి సుధీర్ బాబు,పి శ్రీధర్ రెడ్డి,ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## దళిత బంధుతో జీవనోపాధి వృద్ధి

**ఎంపిడిఓ మలుగ సత్తయ్య**



వికారాబాద్ బ్యూరో 12 ఫిబ్రవరి ప్రజాపాలన : దళిత బంధుతో జీవనోపాధి వృద్ధి చెందుతుందని వికారాబాద్ ఎంపిడిఓ మలుగ సత్తయ్య అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం కామారెడ్డి గూడ గ్రామానికి చెందిన దళిత బంధు లబ్ధిదారుడు ఎక్మామిడి సిద్ధి వినాయక్ తండ్రి దుర్గయ్య కుటుంబాన్ని వారి ఇంటిదగ్గర కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ సిద్ధి వినాయక్ వెల్డింగ్ మరియు ఎలక్ట్రికల్ యూనిట్ ని నెలకొల్పుతాడని పేర్కొన్నారు. ఎలక్ట్రికల్ ట్రైనింగ్ అయ్యిందని వివరించారు. వెల్డింగ్ లో ట్రైనింగ్ తీసుకోవాలని అనుకుంటున్నాడన్నారు. ఈ యూనిట్ ద్వారా తనకు జీవన ఉపాధి కలుగుతుందని దళిత బందులో నన్ను ఎంపిక చేయడం పట్ల పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలిపాడు.

# జేఏసీ ఆధ్వర్యంలో భారీ శాంతి ర్యాలీ



నరసరావుపేట.ప్రజాపాలన :హిజాబ్ కు వ్యతిరేకంగా కర్ణాటక ప్రభుత్వం నిర్వహిస్తున్న రాజ్యాంగ విరుద్ధమైన చర్యలను నిరసిస్తూ శనివారం నరసరావుపేట ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక వరవకట్ట జామియా మసిద్ గ్రౌండ్ నుండి భారీ నిరసన శాంతి ర్యాలి నిర్వహించారు.ఈ ర్యాలీలో కదం తొక్కిన మహిళ మణులు,దారిపొడవునా కర్ణాటక ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పలు నినాదాలతో మహిళా మణులు హోరెత్తించారు, ఈ ర్యాలీ జామియా మసిద్ నుండి మార్కెట్ సెంటర్, మిట్ట బజార్, పెద్ద మసిద్ చౌరస్తా, మల్లమ్మ సెంటర్, గాంధీ చౌక్ సెంటర్, గడియారం స్తంభం సెంటర్, మునిసిపల్ కార్యాలయం మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది అనంతరం ఆర్డీఓ కార్యాలయం లో ఉన్నత అధికారికి మెమోరాండం అందజేశారు.ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చినప్పటినుండి లేని అభ్యంతరం ఒక్కసారిగా ఎలా వచ్చిందని ఆవేదన వ్యక్తంచేశారు, జరగబోవు ఐదు రాష్ట్రాల ఎన్నికల కోసమే విద్యాసంస్థల్లో రాజకీయరంగు కలుపుతున్నారని ప్రశాంతంగా ఉన్న దేశంలో మతకలహాలు సృష్టించి రాజకీయ లబ్ది పొందాలని ప్రయత్నించటం మంచి సంప్రదాయం కాదన్నారు,నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా ఇవ్వకుండా విభజన హామీలు అమలు పరచకుండా, జాతీయ సంస్థలు నమ్ముతూ, విభజించు పాలించు విధానంతో ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తుందని ఖండించారు. ఇప్పటికైన కర్ణాటక ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను స్వస్తి చెప్పి మతసామరస్యాన్ని కాపాడాలని, రాజ్యాంగం ప్రకారం పరిపాలన చేయాలని హెచ్చరించారు జరగబోయే ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో బిజెపి దాని అనుబంధ సంస్థలకు బుద్ధి చెప్పాలని కోరారు హిజాబ్ మతతత్వం కాదని ప్రతి స్త్రీ కు రక్షణ కవచం లాంటిదని పేర్కొన్నారు దేశంలో ఏ సమస్యలు లేనట్టు కేవలం ముస్లింలను టార్గెట్ చేయటం దారుణమన్నారు ఈ కార్యక్రమంలో రఫీ మౌలానా, షాహిద్ రాజా మౌలానా, బాసిత్ మౌలానా,వివిధ పేష్ మామ్ లు, మౌజన్లు, ముస్లిం మత పెద్దలతో పాటు సమైక్య ఆంధ్రప్రదేశ్ ముస్లిం జేఏసీ రాష్ట్ర కన్వీనర్ యస్ కె. జిలానిమాలిక్, మస్తాన్ వలి, గఫర్, జానీ మౌలాలి,మౌలాలి, బాబు, బుజ్జి, బాషా, జి.కె.కరిముల్లా,ఖాలీల్, బడే బాబు, రఫీ, సుబాని తదితరులు హాజరయ్యారు ఈ ర్యాలీలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వన్ టౌన్, టూ టౌన్ పోలీసులు బందోబస్తు నిర్వహించారు



## దూర విద్యా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన స్టేట్ కోఆర్డినేటర్ యం. అక్బర్ ఆలీ



చిలకలూరిపేట:(ప్రజాపాలన)పట్టణ ము లోని ఆర్ వి ఎస్ సి వి ఎస్ , ఉన్నత పాఠశాల,మోడరన్ జూనియర్ కాలేజీ లో నిర్వహించనున్న దూర విద్య కేంద్రీయ ను స్టేట్ కోఆర్డినేట. యం. అక్బర్ ఆలీ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సంధర్బంగా విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చదువుకునే వయసులో చదువుకోవాలని ఉన్నా చదువుకోలేని వారికి కి దూర విద్య ద్వారా కలిగించిన ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. అడ్మిషన్లు పొందిన విద్యార్థిని, విద్యార్థులు తప్పనిసరిగా మీ అప్లికేషన్ లో తప్పులు ఏమైనా ఉంటే చూసుకొని అవి సరి చేయించుకోవాలని తెలియజేశారు.

## విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడమే లక్ష్యం





చీరాల : విద్య, ఉపాధి విషయాల్లో, గ్రామీణ యువతకు అండగా ఉండటమే కాకుండా, విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయ డమే లక్ష్యంగా, గీతా టాలెంట్టెస్ట్ లు నిర్వహిస్తున్నామని, గీతా సర్వీస్ ట్రస్ట్ చైర్మన్ వలివేటి మురళి కృష? అన్నారు.విద్య, ఉపాధి విషయాల లో గ్రామీణయువతకు అండగా ఉంటూ, విద్యార్థుల మెళకువలకు పదును పెడుతూ,2005నుండి చీరాలలోని గీతా సర్వీస్ట్రస్ట్, గీతాటాలెంట్ టెస్టులను నిర్వహిస్తూవుంది.సైన్స్, ఇన్నొవేషన్ అనే అంశంపై,చీరాలలోని అవోపాప్రాంగణంలో చిత్రలేఖనం పోటీలు జరుపగా,స్కూల్స్ నుండి 72 మంది బాల బాలికలు పాల్గొన్నారు.



విజేతలకు ప్రశంసాపత్రాలతో పాటు, ప్రథమ బహుమతికి రూ. 1,000నగదు, ద్వితీయ బహుమతికి రూ. 500 నగదు బహూకరించారు.జూనియర్స్ (6,7 తరగతులు)విభాగంలో, కె.హిమ లైలు, వి.ఉదయ్జ్యోతిస్వరూప్, సీనియర్స్ (8, 9,10 తరగతులు)విభాగంలో, తవ్వా తనుష్, షేక్ ఫజులుద్దీన్ లు, వరుసగా ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించారు.గీతా సర్వీస్ ట్రస్ట్ చైర్మన్ వలివేటి మురళీకృష? పోటీలను పర్యవేక్షిస్తూ, "ప్రతీనెలా రెండవ శనివారం ఇలా ప్రతిభా పోటీలను నిర్వహిస్తామని, విద్యార్థులలో సృజనాత్మ కత, పరిశోధనాత్మకత, ధైర్యం, చొరవపెరిగేలా వివిధఅంశాలపై ఈ పోటీలుంటాయనీ" చెప్పారు.డ్రాయింగ్మాస్టారు కూరపాటి.వెంకట్రావు, బి.ఎస్.ఎన్.ఎల్.ఇంజనీరు శంకర్, భవానీ న్యాయనిరే?తలుగా వ్యవహరించారు.అవోపా నిర్వాహకులు కోడూరి ఏకాంబరేశ్వరబాబు, గుగ్గిలం విశ్వం, నున్నా ఉమామహేశ్వర రావు, అల్లం లావణ్య, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, అతిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యాదాత రత్తయ్య మృతి టిడిపికి తీరనిలోటు

**రత్తయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన ఏలూరి, ధూళిపాళ్ల**



పర్చూరు : కాకతీయ విద్యా సంస్థల అధినేత, విద్యాదాత గణేశుని రత్తయ్య చౌదరి మృతి, తెలుగుదేశం పార్టీకి తీరని లోటని, తెలుగుదేశం పార్టీ అభ్యున్నతికి, ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, పొన్నూరు మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ లు అన్నారు. కాకతీయ విద్యాసంస్థల అధినేత గణేశుని రత్తయ్య చౌదరి కుటుంబ సభ్యులను, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర లు పరామర్శించారు.శనివారం మార్టూరులోని కాకతీయ విద్యాసంస్థలో, రత్తయ్య కుటుంబసభ్యుల ను కలిశారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందరేగా విద్యాభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. గొప్ప వ్యక్తిని కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.

## జడ్పీటీసీ ప్రమీల కృషితో ద్విచక్ర వాహనం పంపిణీ..



తల్లాడ, ఫిబ్రవరి 12 (ప్రజాపాలన న్యూస్): తల్లాడ మండలంలోని బస్వాపురంకు చెందిన కొమ్మగిరి నాగమణి అనే దివ్యాంగురాలుకు మోటార్ వాహనం నూరుశాతం సబ్సిడీతో అందించారు. దివ్యాంగుల కార్పొరేషన్ వాహన సౌకర్యం ద్వారా ఇంటర్ ఆ పైన విద్యనభ్యసించిన దివ్యాంగులకు ఈ ఉచిత సబ్సిడీ అవకాశం ఉంది. ఈ మేరకు ప్రభుత్వం వారి వికలాంగత్వాన్ని బట్టి వాహనాలు పంపిణీ చేశారు. అందులో భాగంగా నాగమణికి తల్లాడ జడ్పీటీసీ సభ్యురాలు దిరిశాల ప్రమీల కృషితో వాహనం అందించారు. దీనిని ఖమ్మంలో రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం జడ్పిటిసి ప్రమీల, దాసురావు దంపతులు ఆమెను కలిసి కొద్దిసేపు మాట్లాడి అభినందించారు.

## రెండు బైకులు ఢీకొని వ్యక్తికి తీవ్రగాయాలు



మధిర: ఫిబ్రవరి 12 ప్రజా పాలన ప్రతినిధి: మధిరలో చాపల మార్కెట్ దగ్గర రెండు బైకులు ఢీకొని ఒక వ్యక్తికి తీవ్రగాయాలైన వి. వివరాలు షేక్ రజాక్ ఇతని వయసు 17 సంవత్సరాలు ఇతను బైక్ మెకానిక్ గా ఖమ్మం లో పని చేస్తున్నాడు. ఖమ్మం ఖమ్మం నుండి విజయవాడకి బైక్ పైన వెళుతుండగా మధిర లో చాపల మార్కెట్ దగ్గర రెండు బైక్లు ఢీకొనడంతో రజాక్ అనే వ్యక్తికి కింద పడటంతో ఎడమ చెవిలో నుండి రక్తం కారడం తో అక్కడ ఉన్న స్థానికులు108 కి సమాచారం ఇవ్వడంతో మధిర 108 సిబ్బంది. గాయపడిన వ్యక్తి మధిర ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించడం జరిగింది. అతన్ని డాక్టర్ గారు పరీక్షించి మెరుగైన వైద్యం కోసం అతన్ని 108 అంబులెన్స్లో ఖమ్మం తరలించడం జరుగుతుంది.

## అదనపు కలెక్టర్ అకస్మిక తనిఖీ



జన్నారం రూరల్, పిబ్రవరి 12, ప్రజాపాలన: మండలంలోని వివిధ గ్రామాల్లో హరితహారం కోసం మొక్కలు పెంచుతున్న నర్సరీలను జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండలంలోని కవ్వాల్ హాస్టల్ తండా, దేవుని గూడా పోన్కల్ గ్రామాల్లో పర్యటించిన ఆయన ఆయా గ్రామాల్లోని నర్సరీలను పరిశీలించారు. అదేవిధంగా చెపడుతున్న పరిశుధ్య పనులు తదితర అంశాలపై సంబంధించిన గ్రామ సర్పంచ్ , పంచాయతీ సిబ్బందిని అడిగి తెలుసు కున్నారు. హరితహారం కార్యక్రమానికి ఎంచుకున్న లక్ష్యం కంటే అదనంగా మొక్కలు సిద్ధం చేయాలని అన్నారు. గ్రామాల్లో పరిశుభ్రత పాటించాలని , ఇందుకోసం గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రజల భాగస్వామ్యం తో ప్రభుత్వ పథకాల లక్ష్యాలు విజయవంతం గా పూర్తి చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ వెంట మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాను చందర్ , ఆయా గ్రామాల కార్యదర్శులు, సర్పంచ్ లు, తదితరులు పాల్గొన్నారు.

## 500 కాంగ్రెస్ పార్టీ సభ్యత్వాలు నమోదు చేసిన ఎన్రోలర్ లను సత్కరించిన మల్లు భట్టి విక్రమార్క



మధిర ఫిబ్రవరి 12 ప్రజాపాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధి లో ఎమ్మెల్యే బట్టి క్యాంప్ ఆఫీస్ లో కాంగ్రెస్ పార్టీ తరపున సభ్యత్వం లో పట్టణంలో 500 సభ్యత్వాలు నమోదు చేసిన లిపుల్లూరి బాబు(704), షేక్ బాజీ(606),బాణావత్ వెంకటరమణ నాయక్(550), మాగం ప్రసాద్(505)లి వీరిని మధిర శాసన సభ్యులు గౌరవనీయులు లిమల్లు భట్టి విక్రమార్క శాలువా కప్పి ఘనంగా సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ కోసం పని చేసే వారు కాంగ్రెస్ పార్టీ మర్చిపోలేదని వారి సేవలు ఎప్పటికీ గుర్తు ఉంటాయని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిసూరంసెట్టి కిషోర్లి మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా, తూమాటి నవీన్ రెడ్డి,కోట నాగరాజు, ఆదిములం శ్రీనివాసరావు, మైలవరపు చక్రిలి మొదలగు వారు పాల్గొన్నారు

## పునీత్ సినిమా పై ప్రభాస్ ఎమోషనల్ పోస్ట్!




చూడటానికి ప్రభాస్ చాలా రఫ్ గా కనిపిస్తాడుగానీ .. ఆయన మనసు చాలా సున్నితమనే విషయం చాలామందికి తెలుసు. ప్రభాస్ సినిమాలు మాత్రమే కాదు .. ఆయన వ్యక్తిత్వం కూడా ఆయన అభిమానుల సంఖ్యను పెంచడానికి కారణమైందని చెప్పుకుంటూ ఉంటారు. తన ఎదురుగా ఎవరూ కష్టపడటం ప్రభాస్ చూడలేరనీ ఎవరూ బాధపడినా ఆయన తట్టుకోలేరని ఇటీవల ఒక ఇంటర్వ్యూలో దర్శకుడు రాధాకృష్ణ కుమార్ చెప్పాడు. ఇక తనతో ఎవరు ఉంటే వారికి తనతో సమానమైన గౌరవ మర్యాదలు దక్కేలా చూడటం ఆయన ప్రత్యేకత అని కూడా అన్నాడు. ఇండియాలో ప్రభాస్ కి ఉన్న స్టార్ డమ్ అంతా ఇంతాకాదు. ప్రపంచవ్యాప్తంగా ఆయనకి అభిమానులు ఉన్నారు. అయినా సెట్లో ప్రభాస్ సింపుల్ గానే ఉంటాడు. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తాడు. అందువల్లనే ఆయనతో కలిసి పనిచేసిన వాళ్లంతా ఆయన మంచితనం గురించి చెబుతుంటారు. ఇక తనకి ఆప్తులైనవారు ఎవరైనా దూరమైతే ఆయన ఎంతమాత్రం తట్టుకోలేడు. ఎక్కడ ఎవరికీ ఎలాంటి కష్టం వచ్చినా ఆయన కదిలిపోతుంటాడు. కోట్ల రూపాయల్లో ఆయన అందించిన సాయమే అందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు. అంత సున్నితమైన మనసు ఉండటం వల్లనే పునీత్ రాజ్ కుమార్ టీజర్ ను చూడగానే ప్రభాస్ ఎమోషనల్ అయ్యాడు. పునీత్ రాజ్ కుమార్ చనిపోవడానికి ముందు చేసిన సినిమా 'జేమ్స్'. ఈ సినిమాలో పునీత్ పాత్రకి ఆయన సోదరుడు శివ రాజ్ కుమార్ డబ్బింగ్ చెప్పిన సంగతి తెలిసిందే. మార్చి 17వ తేదీన ఈ సినిమాను భారీ స్థాయిలో రిలీజ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ సినిమా నుంచి టీజర్ ను రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో పునీత్ పోస్టర్ ను ఎమోషనల్ నోట్ తో ప్రభాస్ పంచుకున్నాడు.'జేమ్స్' రూపంలో మేము ఒక అద్భుతమైన కళాఖండాన్ని చూడబోతున్నామని అనుకుంటున్నాను. పునీత్ సార్ ను అభిమానించే లక్షలాది మందికి ఈ సినిమా ఎప్పుడూ ప్రత్యేకంగా నిలిచిపోతుంది. సార్ .. మిమ్మల్ని మిస్సవుతున్నాము" అంటూ రాసుకొచ్చాడు. ప్రభాస్ పెట్టిన పోస్ట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. రాజ్ కుమార్ వారసుడైన పునీత్ రాజ్ కుమార్ అహంభావానికి సాధ్యమైనంత దూరంగా ఉండేవారు. కోట్ల కొద్దీ ఆస్తిపాస్తులున్నప్పటికీ సామాన్యులతో కలిసిపోయేవారు.సాధారణంగా ఈ కాలంలో ఎవరి సినిమాలు వారు చేసుకుంటూ ముందుకు వెళుతుండటం కనిపిస్తుంది. ఒకరిని ఒకరు పలకరించలేనంత బిజీ. అయినా పునీత్ ఎప్పుడూ కూడా స్నేహితులకు సాధ్యమైనంత దగ్గరగా ఉండటానికే ప్రయత్నించేవారు. కన్నడ చిత్రపరిశ్రమను ఇతర భాషలకు మరింత చేరువ చేయడంలో ఆయన పరిచయాలు .. స్నేహాలు కూడా కీలకమైన పాత్రను పోషించాయని చెప్పుకుంటూ ఉంటారు. అందువల్లనే ఆయన మరణం టాలీవుడ్ స్టార్ హీరోలను సైతం ఈ స్థాయిలో కదిలించిందని చెప్పచ్చు.

### మాస్ స్పీడ్ లో రవితేజ "రావణాసుర" షూటింగ్.!




మాస్ మహారాజ రవితేజ హీరోగా నటించిన లేటెస్ట్ చిత్రం "ఖిలాడి" నిన్ననే రిలీజ్ అయ్యి మంచి రెస్పాన్స్ ని అందుకున్న సంగతి తెలిసిందే. దర్శకుడు రమేష్ వర్మ తెరకెక్కించిన ఈ చిత్రం రిలీజ్ కి ముందే మరిన్ని ఆసక్తికర సినిమాలను స్టార్ చేసి షూటింగ్ కూడా చాలా వరకు చేసేసాడు రవితేజ. మరి ఆ చిత్రాల్లో దర్శకుడు సుధీర్ వర్మతో ప్లాన్ చేసిన ఈ చిత్రం అనౌన్సమెంట్ నాటి నుంచే మంచి ఆసక్తి రేపుతూ వస్తుంది.మరి గత కొన్ని రోజులు కితమే షూటింగ్ ని స్టార్ట్ చేసుకున్న ఈ చిత్రం షూటింగ్ అయితే మాస్ స్పీడ్ లో కొనసాగుతుందని చెప్పాలి. గత ఫిబ్రవరి 2 న షూటింగ్ ని స్టార్ట్ చేసుకున్న ఈ చిత్రం ఈరోజుతో రెండు షెడ్యూల్స్ ని కంప్లీట్ చేసేసుకున్నట్టుగా మేకర్స్ ఇప్పుడు తెలిపారు. దీనితో చిత్ర బృందం కూడా ఒక పోస్టర్ ని వదిలారు. మరి ఈ చిత్రంలో సుశాంత్ కూడా కీలక పాత్రలో నటిస్తుండగా మేకర్స్ సెప్టెంబర్ 30న గ్రాండ్ రిలీజ్ కి ప్లాన్ చేస్తున్నారు.

## బ్లాక్ అండ్ వైట్ పెట్ తో మహేష్ టైంపాస్!



సూపర్ స్టార్ మహేష్ కి ఖాళీ సమయం దొరికితే ఫ్యామిలీతో ఇంట్లోనే సమయం గడుపుతారు. గౌతమ్..సితారలతో కలిసి పన్నీ మూవ్ మెంట్స్ లోకి వెళ్లిపోతారు. తాజాగా మహేష్ మరోసారి కుమారుడు..కుమార్తెతో కలిసి ఎంజాయ్ చేస్తోన్న ఫోటో ఒకటి బయటకు వచ్చింది. అయితే ఈసారి గౌతమ్..సితారతో పాటు బ్లాక్ వైట్ పెట్ కూడా ఉంది. మహేష్ చైర్ లో కూర్చుని పెట్ తలపై పై చేయి వేసు నెమురుతున్నారు. ఇరు ప్రక్కలా గౌతమ్..సితార నుంచొని ఉన్నారు.ఈ ఫోటోలో మహేష్ వైట్ టీషర్ట్...బ్లూ డెనిమ్ జీన్స్ ధరించారు. పిల్లలు ఇద్దరు పెద్దవాళ్లు అవుతుండటంతో మహేష్ ఇలా లవ్ బుల్ పెట్ తో ఆడుకుంటున్నట్లు తెలుస్తుంది.ఈ ఫోటోని నమ్రత ఇన్ స్టా గ్రామ్ లో అభిమానులకు షేర్ చేసారు. ప్రస్తుతం ఆ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. అభిమానులు మహేష్ ని ఇలా సరదాగా గడుపుతోన్న మూవ్ మెంట్స్ చూసి సంబరపడిపోతున్నారు. ఇక మహేష్సినిమాల విషయానికి వస్తే ఇటీవలే సర్కారు వారి పాట షూటింగ్ పూర్తిచేసారు. ప్రస్తుతం ఆ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉంది. ఏప్రిల్ లో చిత్రాన్ని రిలీజ్ చేయడానికి రెడీ అవుతున్నారు. మహేష్ తదుపరి త్రివిక్రమ్ దర్శకత్వంలో తెరకెక్కనున్న చిత్రం షూటింగ్ లో జాయిన్ అవుతారు. ఇప్పటికే స్క్రిప్ట్ సహా అన్ని పనులు పూర్తిచేసి టీమ్ రెడీగా ఉంది.తొలి షెడ్యూల్ దుబాయ్ లో ప్లాన్ చేసారు. అలాగే ఇటీవలే మహేష్ ఏపీ లో టికెట్ల ధరల విషయంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డితో జరిగిన భేటీకి హాజరైన సంగతి తెలిసిందే. పరిశ్రమ తరుపున తాను చెప్పాలనుకున్నది స్వయంగా ముఖ్యమంత్రికి వివరించారు. కరోనా మొదలైన దగ్గర నుంచి సినిమా ఇండస్ట్రీ ఎదుర్కోంటున్న ఇబ్బందుల గురించి ప్రస్తావించడం జరిగింది. ఇలాంటి సినిమా రాజకీయ భేటీకి మహేష్ హాజరవ్వడం ఇదే తొలిసారి.ముఖ్యమంత్రి జగన్ తో సూపర్ స్టార్ కృష్ణ కి మంచి అనుబంధం ఉంది. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాం నుంచి కృష్ణ కాంగ్రెస్ మద్దతుదారుడిగా ఉన్న సంగతి తెలిసిందే.

## 'సలామ్ వెంకీ' కోసం సెట్స్ పైకి కాజోల్!





కాజోల్ అందమంతా ఆమె కళ్లలో ఉంటుంది .. ఆ కనుబొమల కలయికలో ఉంటుంది. ఆకర్షణీయమైన ఆమె కళ్లు .. కట్టిపడేసే ఆ చూపులకు అప్పట్లో అభిమానులు కానివారు లేరు. మిగతా కథానాయిలతో పోలిస్తే కాజోల్ చేసింది తక్కువ సినిమాలే అయినా అవి చూపిన ప్రభావం ఎక్కువ. బాలీవుడ్ లోనే కాదు వివిధ భాషల్లో ఆమెకి ఎంతోమంది అభిమానులు ఉన్నారు.వాళ్లంతా కూడా ఇప్పటికీ ఆమెను అభిమానిస్తూ ఉండటం విశేషం. వివాహమైన తరువాత కొంత గ్యాప్ తీసుకున్న కాజోల్ ఈ మధ్యనే రీ ఎంట్రీ ఇచ్చారు. తనకి నచ్చిన పాత్రలను మాత్రమే చేస్తూ వెళుతున్నారు.అలా ఆమె ఓ ఫీమేల్ సెంట్రిక్ సినిమా చేయడానికి ఒప్పుకున్నారు. సూరజ్ సింగ్ – శ్రద్ధ అగర్వాల్ ఈ సినిమాకి నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. సీనియర్ హీరోయిన్ రేవతి ఈ సినిమాకి దర్శకత్వం వహిస్తున్నారు. ఇంతకుముందు ఈ సినిమాకి 'ద లాస్ట్ హుర్రే' అనే టైటిల్ అనుకున్నారు. కానీ రీసెంట్ గా ' సలామ్ వెంకీ' అనే టైటిల్ ను ఖరారు చేశారు. తాజాగా ఈ సినిమా రెగ్యులర్ షూటింగు మొదలైంది. ఈ సినిమాలో తల్లి పాత్రలో కాజోల్ కనిపించనున్నారు. రీ ఎంట్రీలో తల్లి పాత్రలను పోషించినప్పటికీ ఈ సినిమాలోని పాత్ర అందుకు భిన్నంగా ఉండనున్నట్టు తెలుస్తోంది.ఇది రేవతి రాసుకున్న కథ. తన జీవితంలో తనకి ఎదురైన కొన్ని యథార్థ సంఘటనల ఆధారంగా ఆమె ఈ కథ రానున్నారు. మధ్య వయసులో ఉన్న ఓ తల్లికి తన జీవితంలో ఎలాంటి సమస్యలు ఎదురయ్యాయి? ఆ పరిస్థితులను ఆమె ఒంటరిగా ఎలా ఫేస్ చేసింది? అనే ఆసక్తికరమైన మలుపులతో ఈ కథ నడుస్తుందట. ఈ కథ తన మనసును కదిలించడం వల్లనే కాజోల్ వెంటనే ఒప్పేసుకున్నారని అంటున్నారు. ఈ పాత్ర తన కెరియర్లో చెప్పుకోదగినదిగా నిలుస్తుందనే నమ్మకంతో ఆమె ఉందని చెబుతున్నారు. ఇక రేవతి విషయానికి వస్తే తెలుగు .. తమిళ .. మలయాళ .. కన్నడ .. హిందీ భాషల్లో ఆమె అందరికీ సుపరిచితమే. తెలుగులో 'రాత్రి' .. 'ప్రేమ' .. 'అంకురం' చెప్పుకోదగిన సినిమాలుగా కనిపిస్తాయి. ఇక దర్శకురాలిగా కూడా ఆమెకి మంచి అనుభవం ఉంది. 'మిత్ర్ మై ఫ్రెండ్' .. 'ఫిర్ మిలేంగే' సినిమాలు ఆమె దర్శక ప్రతిభకు కొలమానంగా కనిపిస్తాయి. అలాంటి రేవతి నుంచి ఒక సినిమా వస్తుందంటే సహజంగానే అందరిలో ఆసక్తి ఉంటుంది. ఈ సినిమా ద్వారా రేవతి ఏం చెప్పాలనుకుంటున్నారో చూడాలి.

## యంగ్ స్టార్లతో మెగాస్టార్.. మర్మమేంటీ?



మెగాస్టార్ చిరంజీవి ఖైదీ నంబర్ 150తో మళ్లీ రీఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఆ తరువాత సైరాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన చిరు గత ఏడాది నుంచి మునుపెన్నడూ లేని స్పీడుని చూపిస్తున్నారు. ఎవరు సినిమా అడిగినా ఎడా పెడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చేస్తూ బిగ్ లైనప్ ని రెడీ చేసుకున్నారు. దీంతో ఇండస్ట్రీ వర్గాలతో పాటు ఆయన అభిమానుల్లోనూ ఆనందంతో పాటు చిరు ఏంటీ ఇంతగా స్పీడు పెంచేశారనే ఆశ్చర్యం మొదలైంది.మెగాస్టార్ చిరంజీవి చేతిలో ఇప్పుడు ఏకంగా ఐదు చిత్రాలున్నాయి. ఇప్పటికే ఆచార్య షూటింగ్ పూర్తయిపోయి రిలీజ్ కి రెడీ అవుతోంది. గాడ్ ఫాదర్ భోళా శంకర్ చిత్రీకరణ దశలో వున్నాయి. బాబీ డైరెక్షన్ లో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న మూవీలోనూ నటిస్తున్నారు. ఈ చిత్రానికి వాల్తేరు వీరయ్య అనుకున్నారు. అయితే తాజాగా ఈ మూవీ టైటిల్ ని వాల్తేరు మొనగాడుగా మార్చినట్టుగా తెలుస్తోంది. ఇది చిరు నటిస్తున్న 154వ చిత్రం.కోవిడ్ కారణంగా ఆలస్యం అవుతూ వచ్చిన ఆచార్య 152 వ చిత్రం. ఇందులో రామ్ చరణ్ తో కలిసి చిరు నటిస్తున్న విషయం తెలిసిందే. దీంతో ఈ మూవీపై భారీ హైప్ ఏర్పడింది. కొరటాల శివ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీని నిరంజన్ రెడ్డి అవినాష్ రెడ్డితో కలిసి రామ్ చరణ్ నిర్మిస్తున్నారు. ఏప్రిల్ 29న ఈ చిత్రం సమ్మర్ కానుకగా రిలీజ్ కాబోతోంది. ఇక 153 వ చిత్రంగా మలయాళ హిట్ ఫిల్మ్ లూసీఫర్ ఆధారంగా గాడ్ ఫాదర్ చిత్రం రూపొందుతోంది.మోహన్ రాజా డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీలో యంగ్ హీరో సత్యదేవ్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. అంతే కాకుండా ఈ చిత్రంలోని స్పెషల్ గెస్ట్ పాత్రలో బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ కనిపించబోతున్నారు. నయనతార హీరోయిన్ గా నటిస్తున్న ఈ మూవీ చిత్రీకరణ దశలో వుంది. ఇక 154వ చిత్రంగా దర్శకుడు బాబి ఓ భారీ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ మూవీని నిర్మిస్తోంది. ఈ చిత్రానికి వాల్తేరు వీరయ్య అనుకున్నారు. అయితే తాజాగా ఈ మూవీ టైటిల్ ని వాల్తేరు మొనగాడుగా మార్చినట్టుగా తెలుస్తోంది.ఇందులో మాస్ మహారాజా రవితేజ కీలకమైన అతిథి పాత్రలో నటించనున్నాడు. ఇప్పటికే ఈ వార్తలపై రవితేజ ఇండైరెక్ట్ గా క్లారిటీ ఇచ్చేశారు కూడా. ఇక 155వ చిత్రంగా భోళా శంకర్ తెరకెక్కుతోంది. తమిళ బ్లాక్ బస్టర్ వేదాలం ఆధారంగా ఈ మూవీని రీమేక్ చేస్తున్నారు. తమన్నా హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రంలో చిరుకు సోదరిగా కీర్తి సురేష్ నటిస్తోంది. ఆమెకు జోడీగా యంగ్ హీరో నాగశౌర్య కనిపించబోతున్నారు. ఇవే కాకుండా వెంకీ కుడుములతో 156వ చిత్రాన్ని మారుతితో 157వ చిత్రాన్ని అనిల్ రావిపూడితో 158వ చిత్రాన్ని ఫైనల్ చేశారు చిరు. ఈ చిత్రాలకు సంబంధించిన డీటైల్స్ బయటికి రావాల్సి వుంది. ఇందులోనూ యంగ్ హీరోలకు ఛాన్స్ ఇస్తారా? లేదా అన్నది తెలియాల్సి వుంది. ఉన్నట్టుండి చిరు యంగ్ హీరోలకు తన సినిమాల్లో ఛాన్స్ లు ఇస్తుండటంతో అంతా ఆ మర్మమేంటని ఆరాతీస్తున్నారు. చిరు మాత్రం స్టోరీ డిమాండ్ మేరకే యంగ్ హీరోలకు తన సినిమాల్లో అవకాశాలు కల్పిస్తున్నారని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి.

### ఈటి కోసం సూర్య చాన్నాళ్ళకి ఇంట్రెస్టింగ్ స్టెప్.!



కోలీవుడ్ కి చెందిన అతి తక్కువ మంది స్టార్ హీరోల లోనే మన తెలుగు లో మంచి మంచి మార్కెట్ ఉన్న వారు ఉన్నారు. మరి వారిలో సూర్య కూడా ఒకరు. ఎప్పుడు నుంచో టాలీవుడ్ లో మంచి ఫేమ్ తో కొనసాగుతున్న సూర్య ఇప్పుడు అటు తమిళ్ తో మన దగ్గర సహా పాన్ ఇండియా మార్కెట్ లో ఒక మాస్ సినిమాతోనే థియేటర్స్ లోకి ఎంట్రీ ఇవ్వబోతున్నాడు.రెండు బ్యాక్ టు బ్యాక్ సినిమాలు ఓటిటి లో హిట్ కావడం ఇక వాటి నుంచి మళ్ళీ చాలా తర్వాత ఒక పక్కా మాస్ సినిమా "ఈటి" తో వస్తుండడంతో మంచి అంచనాలు నెలకొన్నాయి. అందుకే సూర్య కూడా మరిన్ని జాగ్రత్తలు ఈ సినిమాకి తీసుకుంటున్నాడు. మరి లేటెస్ట్ గా అయితే ఈ సినిమా కోసం ఓ ఇంట్రెస్టింగ్ స్టెప్ అది కూడా చాలా ఏళ్ళకి తీసుకోవడం ఆసక్తిగా మారింది. ఈ చిత్రం తెలుగు వెర్షన్ కి గాను సూర్య స్వయంగా తన డబ్బింగ్ ని తానే చెప్పుకోవడం జరిగింది. దీనికి సంబంధించి డబ్బింగ్ నుంచి నేరుగా ఫోటోనే బయటకి వచ్చి వైరల్ అవుతుంది. అయితే ఇది వరకే సూర్య గతంలో తన ప్రయోగాత్మక చిత్రం "బ్రదర్స్" కి డబ్బింగ్ చెప్పుకున్నారు మళ్ళీ ఇన్నాళ్ళకి ఈ చిత్రం చెప్పుకోవడం విశేషం. మరి మళ్ళీ ఇన్నాళ్లకు సూర్య తెలుగు వాయిస్ ఎలా ఉంటుందో వేచి చూడాలి.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #5+-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com